VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

తపాలా పైసలు రిజిస్టర్డు నెం. 193

విశాలాంధ్ర

సంపుట 8 | విజయవాడ • 17 అక్టోబరు 1959 • శనివారం | సంచిక 188

భద్రతాసమితికి బ్రిటన్ పైఫిర్యాదు
యెమెన్ ప్రతినిధిచే

సి రా న శా స్త్రా ల యం, అక్టోబరు 16

యెమెన్‌మీద బ్రిటన్ తిరిగి దాడిచేసు సారభించిందని విశ్వ రాష్ట్రసమితిలోని యెమెన్ శాశ్వత ప్రతినిధి భద్రతాసమితి అధ్యక్షుడికి శ్రీఘ్రపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

అక్టోబరు 6వ తేదీన యెమెన్ రాజ్యంలోని అల్‌తైఫ అనే పట్టణంపై బ్రిటిషువారు పారాషూట్ దాడి జరిపారనీ, కొందరు పౌరులు మరణించిన ఆ పోరాటంలో చాలా మంది చనిపోయారనీ, చాలా ఆస్తి నష్టమయిందని ఆ వార్తలలో తెలియజేశారు.

అశోకా అమ్లా రత్నత్రయము
అశోకా అమ్లా హెయిర్, పౌడర్, క్రీయంతైన
నల్లని కురులకు, చల్లని గుణమునకు
సాటిలేనివని ప్రత్యాతిగాంచినవి
ASOKA AMLA Vegetable HAIR OIL
విజయ కెమికల్స్ ముద్రాస్

'పరదప్రాంతాల్లో శిస్తుబకాయిల వసూళ్ల నువాయిదావేయాలి'

ప్రభుత్వానికి రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

బలప్రయోగ పద్ధతులు, జప్తులు కూడవని హెచ్చరిక

(విశాలాంధ్ర విశేషం)

హైద్రాబాద్, అక్టోబరు 16

1352 ఫసలీనుండి ఎంతవరకూవున్న బాకీ బకాయిలన్నింటిని రైతులనుండి వసూలుచేయాలని ఇందుకు అవసరమైతే పోలీసు బందోబస్తునుకూడా ఉపయోగించాలని ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పేదరైతులపై ఈ ఆగ్రహావేశం తగదనీ, ఇటీవల వరదలవల్ల, వర్షాభావం వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కనీసం ఈ సంవత్సరానికైనా బకాయిల వసూళ్ళను వాయిదావేయాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారు నేడొక ప్రకటనలో కోరారు.

శ్రీ కృష్ణారావుగారు తమ పూర్తి ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు:

"1352 ఫసలీ నుండి పేద రైతులు, 16 కోట్ల మేరకు వసూలు కావలసిన బకాయిలు, వడ్డీలు, దస్తావేజులకు జప్తుపెట్టే గృహ సర్వస్వాలను సహితం ప్రభుత్వం వూడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు. అవసరమైతే పోలీసుల సహాయంతో ఘోరమైన బలప్రయోగ పద్ధతులను కూడా నిస్సిగ్గుగా వినియోగించి వసూళ్ళు చేయగలమని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ బకాయిల వసూళ్ళవల్ల, పంటలు పండక, వర్షాభావం వల్ల, వరదల వల్ల, దెబ్బతిన్న రైతులకు, వ్యవసాయ అప్పులను, కౌలుదారులను చేయాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. పేదరైతులకు ఇప్పటికే కష్టనష్టాలు కలిగి వున్నవి. ఇప్పుడు వసూళ్ళ పేరిట వారిని మరింత కష్టపెట్టడం, వారి పశువులను, వ్యవసాయ పనిముట్లను జప్తుచేయడం, వారి గృహాలను వేలంవేయడం, వారిని మరింత నష్టపరిచి, వారి జీవితాలను అగమ్యగోచరం చేయడమే అవుతుంది. ఇటువంటి పద్ధతులు ఆంధ్ర ప్రభుత్వానికి తగవు. ఈ పద్ధతులు ప్రజల్లో ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేకతను కలిగిస్తాయి

వికారి నామ సంవత్సర
ఆశ్వయుజ
బహుళ పాడ్యమి రా. 9-5
అశ్విని రా. 12-5

విశాలాంధ్ర

శనివారం 17-10-1959

జాతి ద్వేషం

జాతి ద్వేషమనే విషాన్ని ఆఫ్రికా, అమెరికా తదితర 'ప్రజాస్వామ్య' దేశాలలో ఎంత దారుణంగా విలయ తాండవం చేస్తోందో అప్పుడప్పుడు కొన్ని ఘటనలు వెల్లడవుతూ ఉంటాయి. మానవత్వం గల ప్రతి వ్యక్తినీ ఆ ఘటనలు కదలించివేస్తాయి. వాటిని వింటున్నప్పుడు 'ప్రజాస్వామ్య' దేశాలుగా పేర్కొనబడుతున్న చోట్ల యీ ఘటనలు జరగడంలోగల అంతర్యం ప్రతిఒక్కరికీ స్ఫురించకపోదు.

నైరుతి ఆఫ్రికాలో పర్యటించిన ఒక అమెరికన్ బృందం అచ్చట నీగ్రోలు అనుభవిస్తున్న యమ యాతనలను, బాధితుల స్వంత మాటలలోనే టేప్ రికార్డు చేసింది. దీనిని ఏకాస సమావేశంలో బాగు విపించారు. ఆఫ్రికాలో నీగ్రోల జీవితం, శ్వేతజాతుల వారి కుక్కల కంటే హీనంగా ఉన్నదని ఒక నీగ్రో వృద్ధుడు ఎంతో బాధతో తెలియజేశాడు. శ్వేత జాతుల బానిసత్వం నుండి తమను విముక్తి చేయవలసిందిగా ఆ నీగ్రో ప్రజలు ఏకాసను అభ్యర్థించారు.

ఈ సంభాషణలు రికార్డు చేస్తుండగా ఆఫ్రికన్ జులీసులు అడ్డగించారని కూడా ఆ వేడుక బృందం తెలియజేసింది.

నైరుతి ఆఫ్రికా ప్రాంతం, బ్రిటన్, ఫ్రాన్స్, తదితర పాశ్చాత్య రాజ్యాల 'ధర్మ కర్తృత్వం' కిందనున్నది. శ్వేత జాతుల 'ధర్మకర్తృత్వం' కింద ఈ ప్రాంతంలో జాతి ద్వేష విధానం ఎంత దారుణంగా కొనసాగుతున్నదో ఈ ఘటన తెలియజేస్తున్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం 'మాలపల్లి' చట్టం, తదితర చట్టాలద్వారా, నల్లజాతుల వారి సందర్శనీ, ఎలా కేటాయించి అవమానాల పాల్జేస్తున్నదో భారతీయులకు ప్రత్యక్షంగా తెలిసినదే.

పెట్టుబడిదారీ ప్రజాస్వామ్యం అత్యున్నత స్థాయిలో ఉన్నదని ఎంచబడే బ్రిటన్, అమెరికాలలోనూ జాతిద్వేషం విపరీతంగా ఉంది. ఇటీవల నే బ్రిటన్‌లో నల్లజాతి వారికీ, శ్వేతజాతి వారికీ తీవ్రఘర్షణలు జరిగాయి. అమెరికాలో ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలలో, చట్టం ఆమోదించినా, ఆచరణలో నీగ్రో బాలబాలికలు, శ్వేత జాతి వారితో కలిసి ఒకే పాఠశాలలో విద్యనభ్యసించే అవకాశంలేదు. అతి స్వల్ప నేరానికి సైతం నీగ్రోలకు అమెరికన్ జడ్జీలు ఉరిశిక్షలు విధించిన ఘటనలు అనేకం.

భారత దేశంలో, బొంబాయి, కలకత్తా నగరాలలో, యూరపియన్ క్లబ్బులు మాత్రమే ప్రత్యేకించబడిన క్లబ్బులు కొన్ని పనిచేస్తున్న రోజులు ఇటీవల వెళ్లిపోయాయి.

అస్పృశ్యత ఈ నాటికీ హిందూ సమాజాన్ని వేధిస్తూ పురుగులాగా వేధించుకు తింటూనే ఉన్నది.

ఇటీవల న్యూయార్క్ అమెరికన్ పత్రికలో వ్యాసం వ్రాస్తూ జాతిద్వేష సమస్యను ప్రస్తావించారు. ఈ నాటికీ ఆఫ్రికాలో ఇది చాలా తీవ్ర రూపంలో ఉన్నదని, ఇతరత్రా పరిస్థితి కొంత మెరుగౌతున్నదనీ అన్నారు. పలువ పెత్తనంతో జాతిద్వేష విధానం మిళితమై ఉన్నదనీ, సాంఘిక న్యాయం, స్వేచ్ఛ లేనిదే ప్రపంచ శాంతి అసాధ్యమనీ నెహ్రూ తెలియజేశారు.

పుట్టుకతోనే మానవులలో హెచ్చు తగ్గులుంటాయనీ, ఒకరు మరొకరిపై పెత్తనం చేయటం సహజమనీ భూస్వామ్యయుగ తత్వవేత్తలు ప్రతిపాదించారు. భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసే సందర్భంలో పెట్టుబడిదారీ వ్యవస్థ నాయకులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సమానత్వం అందరికీ జన్మహక్కుగా ప్రకటించారు.

కాని పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాదవ్యవస్థగా మారి వలస దేశాల దోపిడీ పూనుకోవటంతో, పెట్టుబడిదారీ 'ప్రజాస్వామ్య' పరిరక్షకులే, అతి దారుణమైన జాతి ద్వేష విధానాన్ని వలస దేశాలలో అమలు జరుపుతున్నారు. ఆఫ్రికాలోనూ, తదితర అర్ధ వలస దేశాలలోనూ ఇదే నేటి పరిస్థితి.

మానవ హక్కుల రక్షణ అనేది ఐక్యరాజ్యసమితి లక్ష్యాలలో ఒకటి. ప్రతి సంవత్సరం నవంబరు 11 న. మానవ హక్కుల దినం, ఏకాస అధ్వర్యాన ప్రపంచమంతటా జరుగుతున్నది. కాని ఆచరణలో జాతిద్వేష విధానాన్ని అరికట్టేందుకు ఏకాస, ఎట్టి చర్యలూ తీసుకోవటంలేదు. అమెరికన్ సామ్రాజ్యవాదులు ఏకాసను తమ ప్రచ్ఛన్న యుద్ధాలలో ఒక సాధనగా వాడుకోవటమే ఇందుకు కారణం.

చైనాలో అంతర్భాగమైన టిబెట్టులో అచ్చటి ప్రభుత్వం ప్రజాతంత్ర భూస్వామ్య సంస్కరణలను అమలు జరిపి శతాబ్దాల దాస్యశృంఖలాలను తెంచి బానిసలను విముక్తి చేస్తుంటే మానవ హక్కులకు భంగం కలిగిందని అమెరికా తీర్మానాలు ఆమోదింప జేస్తున్నది. కాని తమ దేశంలోనూ, ఇతర పెట్టుబడిదారీ ప్రభుత్వాల ధర్మకర్తృత్వంకింద ఉన్న దేశాలలోనూ భూస్వామ్య దోపిడీకి చిహ్నంగా అమలు జరుగుతున్న దారుణ జాతిద్వేష విధానాన్ని తొలగించే యత్నాలు చేయటంలేదు.

ఐక్యరాజ్య సమితి తన ఉనికి సార్థక పరుచుకోవాలంటే జాతిద్వేష విధానాన్ని నిర్మూలించేందుకు పూనుకోవాలి. అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రచ్ఛన్న యుద్ధ పథకాలకు సాధనంగా ఉపయోగ పడరాదు.

ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ

నాగపూర్, అక్టోబరు 15

బొంబాయి రాష్ట్రంలో కొల్హాపూర్ జిల్లా ప్రభుత్వ ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీకి బొంబాయి పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. కె. పంథే నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పరిశ్రమలోని ప్రధమ అర్క్ ఫర్నేస్ సంవత్సరానికి 20 వేల టన్నుల కార్బన్ ఫెర్రో మాంగనీసును ఉత్పత్తి చేస్తుంది.

లావోస్‌లో ఉత్తర వియత్నాం జోక్యం వద్దిదే

ఐరాస ఉపసంఘం అభిప్రాయం

టోక్యో, అక్టోబరు 15

లావోస్ రాజధాని ప్రభుత్వం తన దేశంలో ఉత్తర వియత్నాం సేనలు ప్రవేశించాయని ఐక్యరాజ్యసమితికి ఇటీవలనే ఫిర్యాదుచేసింది. దానిపై వాస్తవాలను గ్రహించాలని సమితి ఒక వాస్తవ విషయ నిర్ధారణ సంఘాన్ని అక్కడకు పంపింది. ఇప్పుడు అలాంటి ఫిర్యాదులు అవసరం ఏమీలేదని ఆ సంఘం భావిస్తున్నదని జపానులో ఐ హుకో ప్రచారంగల "అసాహిషింబున్" అన్న పత్రిక వ్రాసింది.

ఈ వాస్తవ విషయ నిర్ధారణ సంఘంలో పాలుగొనే దేశాల ప్రతినిధులున్నారు. దీనికి జపాన్ ప్రతినిధిగా నిక్షిప్తులుగా అధ్యక్షులు. వీరు ఒక నెల రోజులు లావోస్‌లో పర్యటించి తిరిగి వచ్చి జపానుకు తిరిగి వచ్చారు.

లావోస్‌లోని సాంనువా జిల్లాలో ప్రభుత్వ సేనలు పట్టుకున్న పైలట్‌లో లావోషియన్లు కానివారు ఎవరూ లేరని ఆ సంఘం తెలుసుకున్నదని కూడ యీ పత్రిక వ్రాసింది.

రాచరిక ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన సేనలు ఉపయోగించినటువంటి ఆయుధాలే - చిరకాల జాతీయవాదులు తయారైనవాటితో కూడా — ప్రభుత్వ సేనలుకూడ ఉపయోగించి యుండవచ్చునని యీ సంఘం అభిప్రాయపడింది.

సాంనువాజిల్లాలో గెరిల్లాపోరాటం సాగుతున్నట్టు యీ సంఘం తెలుసుకున్నదని యీ పత్రిక తెలిపింది.

ఇక ఐక్యరాజ్య సమితికి సమర్పించే నివేదిక తయారు చేయడం కోసం న్యూయార్కులో యీ శాస్త్రవ విషయ నిర్ధారణ, సంఘం త్వరలోనే సమావేశమవుతుందని దీని అధ్యక్షుడు సీబుసబా పత్రికల వారికి తెలియజేశాడు.

భారత, పాక్ ప్రతినిధుల సంప్రదింపులు

కరాచి, అక్టోబరు 15

భారత, పాకిస్తాన్ దేశాలకు చెందిన ఆర్థిక శాఖాధికారులు యీ రెండు దేశాలకు సంబంధించిన ప్రధాన ఆర్థిక విషయాలన్నింటిపైనా నేడు చర్చలు ప్రారంభించారు.

ఈ సంభాషణలు సుహృద్భావ వాతావరణంలో సాగాయని ఒక పాకిస్తాన్ అధికార ప్రతినిధి తెలిపారు.

గత 12 సంవత్సరాల నుంచీ చేస్తున్న ప్రధాన ఆర్థిక సమస్యలన్నింటినీ చర్చించాలని యీ రెండు దేశాల ఆర్థికమంత్రులు గత ఆగస్టు నెలలో ఢిల్లీలో సమావేశమై నిర్ణయించుకున్న దాని ఫలితంగానే యీ సమావేశం యీ సంప్రదింపులు సాగుతున్నాయి.

భారతదేశాన్ని విభజించినందువల్ల పాకిస్తాన్ వంతుకు వచ్చిన రుణం, ఆదిభాగ్యభారత దేశపు రిజర్వ్ బ్యాంకు ఆస్తుల్లోనూ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, తదితర వాటిల్లో ఇంకా మిగిలిపోయిన ఆస్తుల్లోను పాకిస్తానికు రావలసిన భాగం, పూర్వపు బెంగాలు పంజాబు రాష్ట్రాల నిల్వలలో పాకిస్తానికు దక్కే భాగం యీ సమస్యలలో చేరుతున్నాయి.

ఎక్కువగా, చర్చించే సమస్యల పరిష్కారం నిర్ణయించడానికి మాత్రమే యీ సమావేశాన్ని వినియోగించారు.

భారతదేశానికి పాకిస్తాన్ ఇవ్వవలసి ఉన్నట్టు చెప్పుకున్న సుమారు 90 కోట్ల రూపాయలకు సంబంధించిన వివాదగ్రస్తమైన విషయాలను ఢాకా సంప్రదింపులలో ఆఖరున తీసుకుంటారు.

భారత ప్రతినిధివర్గానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక కార్యదర్శి శ్రీ రంగాచారి నాయకత్వంగా వున్నారు. భారత హైకమిషన్‌లో సలహాదారుడైన శ్రీ మెహతా కూడా పరిశీలకుడుగా హాజరయ్యారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ఆర్థిక శాఖ కార్యదర్శి హెచ్. ఎ. పరీద్ నాయకత్వం వహించారు.

నేటి సమావేశంలో భారతదేశానికి పాకిస్తాన్ ఇవ్వవలసిన దేశ విభజన రుణం ఎంత అన్న దానిని గురించి ఒక అంగీకారానికి రావాలని చర్చించారు.

భారతదేశానికి 800 కోట్లు రావలసి వుందని చెబుతూంటే, అది 180 కోట్లే నని పాకిస్తాన్ అంటోంది.

గృహ నిర్మాణశాఖా మంత్రుల సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 15

అఖిల భారత గృహ నిర్మాణ శాఖా మంత్రుల సమావేశం నవంబరు 5 నుండి 7 వ తేదీ వరకు యిక్కడ జాలీలీ హాలులో జరగనున్నది. కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ సహాయశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ప్ర. సో. పార్టీ వార్షిక నివేదిక

బొంబాయి, అక్టోబరు 15

భారతదేశంలో నియంతృత్వ కమ్యూనిజానికి, ప్రజాతంత్ర సోషలిజానికి మధ్య జరిగే పోరాటమే అంతిమ పోరాటం కాగలదని ప్రజా సోషలిస్టు పార్టీ నేడు పార్టీ జాతీయ కార్యకర్తలకి సమర్పించిన 1958-59 వార్షిక నివేదికలో పేర్కొన్నది.

ఈ నివేదికను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోరే తయారు చేశారు. దీనిని కార్యవర్గం ఆమోదించింది.

హింసాత్మకమైన మార్గాలు తొలిగించని ఒకానొక కొత్త ప్రమాదం ఏర్పడి వస్తుతోందని, ఒక్క భారతదేశమే గాకుండా, యావత్తు ఆసియాఖండమే ఈ ప్రమాదానికి గురిఅయే ప్రమాదముందని ఆ నివేదికలో భయాందోళనను వ్యక్తంచేశారు.

ఈ నివేదికను పార్టీ జాతీయ మహాసభకు సమర్పిస్తానని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. "సుస్థిరమైన కమ్యూనిస్టుపార్టీ రూపంలో వైకల్యం కమ్యూనిజం భారతదేశంలోనూ, ఆసియాలోని యితర దేశాలలోనూ కంచుమాంగదళం పాత్ర జరిపిస్తోందని" నివేదికలో ఆరోపించారు.

మహాగుజరాత్ జనతా పరిషత్, సంయుక్త మహారాష్ట్ర సమితులలోని కమ్యూనిస్టులతోనూ, భవిష్యత్తులో పార్టీకి వుండాల్సిన సంబంధాల్ని గూర్చి కూడా ఈ నివేదికలో ప్రస్తావనవుంది.

ఇండోనేషియా కమ్యూనిస్టుపత్రికపై నిషేధం

జకార్తా, అక్టోబరు 15

ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక "హరియన్ రాక్యత్" (ప్రజా పత్రిక)ను నిషేధిస్తూ జకార్తా మిలిటరీ అధికారులు నేడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధం తిరిగి మరో విధంగా తెలియజపేదాకా అమలులో వుంటుంది.

ఇండోనేషియా అధ్యక్షుడు సోకార్నో ఇటీవలనే ఒక విశాదాస్పదమైన ఉత్తర్వు చేశారు. దాని ప్రకారం రాష్ట్రాల్లోను, స్థానిక శాసనసభల్లోను ఎన్నికల ద్వారా అధికారానికి వచ్చిన అధికారులను తొలగించడానికీ, అలాగే అధికారులను నియమించడానికీ జకార్తాలోని కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వబడింది. ఈ విషయమై ఈ కమ్యూనిస్టు దిన పత్రికలో ఒక వ్యాసం ప్రచురించడం కూడా కారణం పురస్కరించుకొని యీ నిషేధం విధించారు.

ఈ శాసనాల్లో చాలా వాటిల్లో కమ్యూనిస్టులకే మెజారిటీ వుంది. అందులోను ప్రత్యేకంగా చాలా ఎక్కువ జనాభావున్న జావాద్వీపంలో అలాగే పెద్దపెద్ద ప్రాంతాల్లో ఎన్నికలు జరిగే సంస్థలలో కమ్యూనిస్టులు అత్యధిక మెజారిటీని సంపాదించారు.

కొంత కాలం క్రింద యీ పత్రిక సంపాదకునికి యిచ్చిన "రాజనామా హెచ్చరిక"ను అమలు జరపకుండా నేడు యీ నిషేధం విధించామని జకార్తా నగర మిలిటరీ అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బాలబాలికల అత్యవసర నిధికి కెనడా

ప్రభుత్వం 90 లక్షల పౌండ్ల పాలపొడిని విరాళంగా ఇచ్చింది.

కాంగ్రెసుతో ప్ర.సో. పార్టీ విలీనం

ప్ర.సో.పార్టీ నాయకుని ఖండన

బొంబాయి, అక్టోబరు 15

కాంగ్రెసు పార్టీలో ప్రజాసోషలిస్టుపార్టీ కలసిపోతున్నదని కొన్ని పత్రికల్లో పచ్చిక వార్తలు వస్తున్నాయని ప్ర. సో. పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ప్రేమభాయిక్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

కాంగ్రెస్‌తో ప్ర. సో. పార్టీ విలీనమవుతున్నదనే వార్తలను కొంతమంది కనిపట్టుకొని ప్రచారం చేస్తున్నారని, అటువంటిదేమీ లేదని తన ఖచ్చితంగా చెప్పుకున్నానని ఆయన అన్నారు.

కేరళలో కేవలం ఎన్నికల దృష్టితో కొరకు ప్ర. సో. పార్టీ కాంగ్రెస్‌తో చేతులు కలిపిందని ఆయన చెప్పారు. ఇలా జరగడానికి కారణం కేరళలోని ప్రత్యేక పరిస్థితులే నని సమర్థించారు. అంతేగాని కాంగ్రెసుతో ప్ర. సో. పార్టీ విలీనం కావడమన్న సమస్యే లేదని చెప్పారు.

బొంబాయి భవితవ్యంపై ఇందిరాగాంధి ప్రకటన

సంగమనేర్ (అహ్మద్‌నగర్) అక్టోబరు 15

అసంఖ్యాక ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా బొంబాయి రాష్ట్ర భవిష్యత్తుకనుగుణ్యం నిర్ణయం తీసుకోబడుతుందని, ఈ నిర్ణయం చాలా త్వరలోనే జరుగనున్నదని కాంగ్రెస అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

ఆమె యింకా యిలా అన్నారు: ప్రజల న్యాయమైన కోర్కెల్ని తీర్చడంలో కాంగ్రెసుకు ఎప్పుడూ సమ్మతం వుంది. అందువలనే బొంబాయి సమస్యపై ఎటువంటి సంప్రదింపులకైనా మేము సదా సిద్ధంగా వుండేవాళ్ళం.

శ్రీమతి ఇందిరా మహారాష్ట్రలో అయిదు రోజులుగా పర్యటిస్తున్నారు.

పురావస్తు కళా ఖండాల సంరక్షణ చట్టం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

సంరక్షించబడుతూన్న పురాతన శిల్పాలను నాశనం చేసినా, తొలగించినా, వాటి రూపాలను పాడు చేసినా, దుర్వినియోగం చేసినా, చట్టప్రకారం అతి పెద్ద నేరమే అవుతుంది. ఈ నిబంధన 1958 పురాతన శిల్పాలు, పురావస్తువులు చట్టంలో చేర్చబడింది. అది నేటినుండే అమల్లోకి వస్తుంది.

ఈ కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చే రూల్సు గెజెట్‌లో ప్రకటించబడ్డాయి.

1904 సంవత్సరపు చట్టంకన్నా ఈ కొత్తచట్టంవలన పురాతన సాంస్కృతిక కళా ఖండాలను సంరక్షించే అవకాశాలు కల్గాయి.

పురాతన సాంస్కృతిక కళా ఖండాలు ఈ విషయ తెల్పిన ప్రతి కాల్లో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాద్‌లో చార్‌మినార్, గోల్కొండ రాష్ట్రంలో పట్టదకల్‌లో గల మధ్య భవనం, నలందాలో గల బౌద్ధ స్తూపాలు.

బొంబాయి రాష్ట్రంలో గల అజంతాగుహలు, ఎలిఫంటా, కార్లగుహలు; ఢిల్లీకోట, ఢిల్లీలో కతుబ్ పురాతన స్థలాంతరం; మధ్యప్రదేశ్‌లో గల భూజరీహోలో కొన్ని దేవాలయాలు; బాగ్‌లోగల బౌద్ధగుహలు, సాంచిలో బౌద్ధ స్థూపాలు, మద్రాసు రాష్ట్రంలో కృష్ణగిరి, రాజగిరికోండలపై గల స్థూపాలు; బీజాపూర్‌లో గోల్గుంబాజ్; శ్రీరంగపట్నంలో దారియా దౌలత్‌బాగ్, కేశవస్వామి ఆలయం; ఆగ్రాలో ఆగ్రా కోట, అర్జున సమాధి, లక్నోలో రెసిడెన్సీ బిల్డింగు.

పంచాయతీ సమితి ఎన్నికల కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ శ్రీ వి.రామకృష్ణారావు ప్రకటించారు:

దొడుబాలాపూర్, దేవనహళ్ళి, భీమడోలు బ్లాకులలో ఎన్నికలు అక్టోబరు 24, 27, 28 తేదీలలో జరుగుతాయి.

కోయిలగూడెం, గోపాలపురం బ్లాకులలో అక్టోబరు 24, 27 తేదీలలో జరుగుతాయి. ఆకీడు, మొగల్తూరు బ్లాకులలో ఈ నెల 24, 26 తేదీలలోన; కామవరపుకోట, చింతలపూడి బ్లాకులలో ఈ నెల 17, 28 తేదీలలోన; గణపవరం, పెంటపాడు, తాడేపల్లిగూడెం బ్లాకులలో 24, 26, 27 తేదీలలోను; కొవ్వూరు, నిడదవోలు బ్లాకులలో ఈ నెల 23, 26 తేదీలలోను ఎన్నికలు జరుగుతాయి.

"ఆహార కొరత తీరాలంటే పాలు ఎక్కువగా తాగాలి"

ఆహార మంత్రి పాటిల్ చిట్కా

మద్రాసు, అక్టోబరు 15

ఆహారధాన్యాల సప్లయిలమీద పడే భారాన్ని, పత్తిడిని తగ్గించడానికి ప్రజలు నేడు అనుసరిస్తున్న ఆహారపుటలవాట్లను మార్చుకొని, పాలు వగైరా పుష్టికర పదార్థాలను హెచ్చుగా భుజించాలని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు.

ఆ విధంగా ప్రస్తుత ఆహార సమస్యను పరిష్కరించడమేగాక, ప్రజల ఆహారం సుసంపన్నమవుతుందని కూడ అన్నారు. మూడవదశం పాలకేంద్రాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ ప్రసంగించారు. కొన్నాళ్ళ క్రిందట యీ కేంద్రాన్ని మద్రాసులో నే మైళ్ళ దూరానికి తరలిస్తారు.

ప్రజలకు పటుత్వమైన, మంచి పాలు అందించే నిమిత్తం భారత దేశంలోని ముఖ్యనగరాల్లో ఈ పాల పరఫరా కేంద్రాల నిర్మాణంలోనం విదేశీదూరకాన్ని తగినంతగా ఇచ్చిన న్యూజీలాండు ప్రభుత్వాన్ని మంత్రి అభినందించారు. న్యూజీలాండు నుంచి యీ సహాయం అభ్యర్థయ్యే తరుణ యీ విషయమై ప్రభుత్వం తగిన పెట్టిన పథకాన్నీ నిలిపివేయడం జరిగిందన్నారు.

బొంబాయిలో ఆడిలో ప్లేగు వ్యాధి నుండి కాపాడాలని ఉద్దేశించిన ప్రాంతం ఒక పాలకేంద్రానికి అనువైనదనీ, ఎలా అభివృద్ధిగాంచిందో ప్రస్తావించి అలాంటి కేంద్రాలే మద్రాసు, కలకత్తా, ఢిల్లీల వంటి నగరాల్లో నిర్మించాలని ఆలోచన కలిగిందన్నారు.

ఢిల్లీ, బొంబాయికంటే మద్రాసు నగరమే పాలసరఫరా అభివృద్ధికి ఎక్కువ అనువుగా వుందన్నారు. అన్ని విధాల మూడవదశం కేంద్రం వృద్ధి అవుతుందని చెప్పారు.

ఈ కేంద్రం క్రింద 700 ఎకరాలుంది; ఎనిమిది యూనిట్లు క్రిందకని చేస్తుంది; మొదటగా 500 ఆవులు, గేదెలు ఇందులో చేరతాయి. దీని నిర్మాణానికి రు. 125,000,000/- పడుతుంది.

1961 నాటికి 4000 పాల పశువులు ఇందులో చేర్చబడుతాయి. సుమారు 16,000 పశువుల యజమానులు యీ కేంద్రానికి చుట్టుపట్లవున్న గ్రామాలలో నివాసముండడానికి ప్రోత్సాహిస్తారు. అప్పుడు వారిచుట్టూనుండి యీ కేంద్రం పాలను కొని, సరఫరా చేసుకుంటుంది.

గ్రంథాల దిగుమతి విధాన ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

1959-60 సంవత్సరాలకు గ్రంథాల దిగుమతి విధానం గురించి తదితరంగా ప్రకటించబడింది.

దాదాపు అంతకుముందు దిగుమతిదారులుగా ఉన్నవారికి 'డీలర్ల'గా నూటికి నూరు వంతులు కోటా ఇవ్వబడింది. ప్రస్తుత సంవత్సరం అర్ధభాగానికి వీరు తిరిగి లైసెన్సు ఇచ్చే అధికారులు పరదర్శకాన్ని చేయవలసి లేదు. 59 వ సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబరు కాలానికి గ్రంథాల దిగుమతుల లైసెన్సులు మరో ఉత్తరం జత పరచి పంపడమూ, కోటా సర్టిఫికెట్టూ, కట్టవలసిన డబ్బు చలాన లైసెన్సు ఇచ్చే అధికారులకు పంపితే చాలు.

ఈ సంవత్సరం జరుగుతున్న అర్ధభాగానికి కేటాయించబడిన లైసెన్సు కోటాలు ఈ విషయ మార్పులపై యివ్వబడ్డాయి. కాటి విలువలు నూటికి నలభై వంతులు మించకుండా నవలలను దిగుమతి చేసుకోవడానికి ఉపయోగించాలి. తరిమ్మా 60 వంతులు విజ్ఞానశాస్త్రం, పిల్లల పుస్తకాలను దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఇవ్వబడ్డాయి. కాని బీభత్స ప్రధానమైన సాహిత్యాన్ని దిగుమతికి అనుమతివ్వబడదు.

హిందీ 'భూషణ్' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 14

హైదరాబాద్ హిందీప్రచార సభవారు ఆగస్టు 1959 లో నిర్వహించిన హిందీ 'భూషణ్' పరీక్షా ఫలితాలను దిగువ ఇస్తున్నాము.

ప్రత్యేక ప్రతిభ పొందినవారు.

రూప్‌సింగ్ వెంకటరావు చౌదరి, ఉదిర్, మార్కులు 281.

వడిపల్లి సత్యనారాయణరాజు రాజురాజు, పర్సాపురం, మార్కులు 229.

బాంబేలాల్ చుడీవాల్, బోరంగాబాద్, మార్కులు 218

రెండవ తరగతి

2 8 18 19 32 (38) (40) 43 44 46 54 78 79 81 98 94 113 129 130 156 157 173 186 189 192 194 198 199

204 207 208 209 211 212 231 235 239 234 235 236 244 245 275 282 292 295 299 300.

306 313 325 338 339 (346) 349 360 370 372 373 374 375 380.

407 408 409 431 438 438 442 444 452 456 463 583 489.

526 529 568 564 569 570 (572) 575 577.

(637) 639 650.

మూడవతరగతి

(1) 4 6 9 10 11 13 (17) 21 22 (23) 26 25 30 34 (41) (42) 45 47 (48) 50 56 58 59 61 62 64 67 70 72 73 77 82(83)84 85 87 88 90 92

109 112 113 114 115 117 119 124 126 127 128 131 136 (49) (152) 154 (155) 162 173 171 172 174 175 176 177 178 179 181 182 183 187 (189) 190 191 195

205 214 216 219 220 (222) 226 231 232 237 238 239 241 243 248 250 251 252 258 254 255 257 258 260 (262) 264 (267) (268) (269) (272) 276 277 278 280 (285) 286 288 289 (290) 291 293 294 295 298.

301 304 (305) 309 311 319 324 326 (332) (333) (334) 340 341 342 343 344 345 (348) (350) (352) (356) (357) (358) 359 361 362 363 364 (366) 369 371 378 382 383 387 392 395 395 (399) 400.

401 402 (403) (405) (406) 412 414 415 416 417 420 421 423 425 426 430 432 435 437 441 445 449 455 458 460 461 463 464 465 470 (475) 476 480 (486) 495 496

510 511 513 514 515 517 520 (522) 524 527 528 (532) 533 547 549 549 (551) 557 (560) 562 566 571 (590) 591 596 597 598 600.

603 607 633 636 (638) 641 643 644 646 647 648 649.

మూడవ పరీక్షలో ఉత్తీర్ణులు

651 653 654 655 656 658 659 660 661 665 666 667 668 669 670 671 672 676 677.

ప్రాంతాలలో పెంపొందు కళాశాల, మూడవ పరీక్షకు మాత్రమే హాజరు కావాలి.

ఐరాసలో టిబెట్‌పై చర్చకు మొరార్జీ దేశాయి వ్యతిరేకత

కాన్ఫ్రాన్సిస్కో, అక్టోబరు 16

భారతప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి ప్రపంచ వ్యవహారాల సమితి ఏర్పాటు చేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ న్యాయశాస్త్ర రీత్యా టిబెట్టుపై చర్చ జరిపే హక్కు ఐక్యరాజ్యసమితికి లేదని చెప్పారు.

ఇంకా ఇలా అన్నారు:

"టిబెట్టు స్వయం పరిపాలనాధికారాన్ని నేనూ అంగీకరించింది మేమబాగా టిబెట్టును నేనాలో ఒక భాగంగానే అంగీకరించాం. అలాంటి పరిస్థితి ఉన్నప్పుడు సమస్య, నేనాలగాని, టిబెట్టుకగాని ఐక్యరాజ్య సమితిలో చర్చకు తీసుకురావడం సరైనదేనా?"

విందు అనంతరం నగర పౌరులు చూడాలని శ్రీ మొరార్జీ దేశాయి బయలుదేరి వెళ్లారు.

రేడియో

ఆదివారం, అక్టోబరు 18

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-45 సంగీత శిక్షణ; 8-0 అం. వా; 8-15 హిం. వా; 8-30 పాలపిల్లి - చిన్నపిల్లల కార్యక్రమము; మధ్యాహ్నము: 12-30 సాక్షాత్కార్ ఎ జి సుబ్రహ్మణ్యం; 1-0 శిష్టు గారీకతి శాస్త్రి: వీణ; 1-30 పి. జయవంతి దేవి, 1-50 తె. వార్తలు; 2-0 ఆకాశవాణి కిశ్రాంగ్; 3-0 హుంగళ్ళబలం లేక్షియో సంక్షిప్త శబ్దచిత్రం (మరుగాసునుండిరిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు - మూడు మాడులు (కాటికి) రచన: ఎమ్. వెంకటాచలపతి; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 ఉత్తమ కథలోపతి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7-40 లలిత సంగీతం, 8-45 ఎస్. జి. కిట్టప్ప 9-0 అం. వా; 9-30 వీణావాద్యయము: నిలయ విద్వాంసులు; 10-30 జపాంతి

హైద్రాబాద్ - (ఎ)

ఉదయము: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40భక్తి రంజని (విజయవాడనుండి రిలే); 7-0 తె వా; 7-15 అనురాగిణి; 7-30 వాద్యబృందము; 7-45 సంగీత శిక్షణ, 8-0 అం. వా; 8-15 హిం. వా, 8-30 భక్తిగీతాలు; మధ్యాహ్నము: 12-30 చిత్రజగత్; 1-0 రంగనల్లి; 1-30 ప్రాంతీయ సంగీతం; 1.50 తె వా; 2-0 బాలప్రపంచ సంగీత్, 2-10 ఉ. వా; 2-20 బాల విహారం - చిన్నపిల్లల కార్యక్రమము; 3-0 హుంగళ్ళబలం (మద్రాసునుండి రిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 నగరవాణి; గణపతి (సీరియల్ నాటిక); 7-0 తె. వా, 7-15 కన్నడ శ్రోతలకు; 8-0 చిత్రసీమ; 9-0 అం. వా; 9-15 ఉ. వా; 9-30 లలిత సంగీతగోష్ఠి; 10-30 మధ్యాహ్ని.

హైద్రాబాద్ - (బి)

ఉదయం: 6-30 సుప్రభాత్, 8-45 మూలి పద్మనాభరావు; మధ్యాహ్నం: 12-30 (హైా. బి.); 2-10 శాస్త్రీయ సంగీత; 2-20 (హైా. బి); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు - విజయవాడనలె, 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మూలి పద్మనాభరావు; 8-0 (హైా బి); 9-15 లలిత్ సంగీత్; 9-30 (హైా. బి); 10-30 మధ్యాహ్ని.

బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 16

[మధ్యాహ్నం గం॥ 1 సమయం]

బంగారం ధరలు

నేలమీద: పాత	124	0 0
కొత్త	122	12 0
వడగలు	80	4 0
వెండి: 100 తులములకు	201	8 0
తులము	2	1 0

ధాన్యం ధరలు

24 వెండరు	క 32	0 0
వంకబాగాలు	30	8 0
12 వెండరు	29	0 0
అక్కడ్సు	28	0 0
తమలపి	28	0 0

నిత్యం ధరలు

24 వెండరు	క. 74	0 0
వంకబాగాలు	71	0 0
12 వెండరు	68	0 0
అక్కడ్సు	66/-	64 0 0
తమలపి	64	0 0

అపరాల ధరలు

మినుములు 24పౌరా	52/-54	0 0
కందులు	45/48	0 0
పల్లి పెసలు(మూగాలి)	52	0 0
పచ్చ పెసలు 280 పౌ	54	0 0
పచ్చ పెసలు(పెద్దవి)	49/-50	0 0
పెసరలు (పేరాలి)	45	0 0
పెసరలు (వంగాల్)	37	0 0
ధనియాలు 25పౌంకాలు	68/-70	0 0
పులగలు	39/45	0 0
అవిసెలు	45	0 0
వంటకారం (పుయ్యూరు)	118	0 0
కొబ్బరి మూడెడ్డా	41	8 0
నెల్లూరి బియ్యం	9	12 0
నెల్లం ,, 7-0-0	8	12 0
మిర్చి ,, 30-0-0	35	0 0
నీరుల్లి ,, 2-10-0	8	6 0
చింతపండు ,, 10-0-0	18	0 0
నువ్వులనూనె ,,	36	0 0
పేరుగడకట్టు 177 పౌ		
జడ్డయ్యపేట	67	0 0
కోడాడ	68	0 0
మూగ పలుగు	18	14 0
కోడ 160 పౌనులు	35	0 0
కొబ్బరికాయలు 1000పౌ	254/-225	
వంగలు 100కి	101	0 0
జీడి పొర్వర్డ	94	12 0
తవుడు 2 కట్టు	11	0 0
,, 8 ,,	12	8 0

కొలంబోకట్టడ ఒక గుట్టక్రింద కొంత మంది మన్ను, త్రవ్వుతుండగా, గడ్డ విరిగి, 4 గురు చనిపోయారు.

పంచాయతీ ఎన్నికలు

చీపురుపల్లి, అక్టోబరు 15

శ్రీకాకుళం జిల్లా, చీపురుపల్లి తాలూకా, తోడ్రంగి పంచాయతీకి శ్రీయుతులు ఐ పిళ్ళ అప్పలస్వామి నాయుడు, పిళ్ళ జానకిరామస్వామి నాయుడు, గొంటి అప్పలస్వామి, రెల్లి తాత, ఎం. సురనాయుడు, జలపూడుల వెంకన్నపేట, దేవారి మూరాయ గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దేవాడ

చీపురుపల్లితాలూకా దేవాడ పంచాయతీకి శ్రీయుతులు కవకతి రాముదాసు, బొబ్బిలి రామమూర్తి, చందక మహాలక్ష్మి, కరణం అప్పిరి నాయుడు, కరణం సూర్యనారాయణ, మజాంతి పైడిపల్లి, మూమిడి చిన అప్పయ్యగార్లు ఎన్నికయ్యారు.

కత్తులకవిటి

శ్రీకాకుళంజిల్లా కత్తులకవిటి పంచాయతీకి ఈ దిగువ అభ్యర్థులు ఎన్నికైనారు:

శ్రీయుతులు రవుకు చంద్రశేఖరరావు, గెడెల స్వామి నాయుడు, కాంద్రోతు అప్పలనాయుడు, కొత్తలపు పరశురాము నాయుడు, పగడ కొండ వెంకటనాయుడు, నిమ్మక కృష్ణమూర్తి దొర, విడ్డేర సూర్యనారాయణ.

చిలకాం

పార్వతీపురం తాలూకా చిలకాం పంచాయతీకి ఈ క్రింది వారు సభ్యులుగా ఎన్నికైనారు:

శ్రీయుతులు ఏనిరెడ్డి అప్పలనాయుడు (కాం.ఐ.), కట్టు రామినాయుడు (క), కట్టు అప్పలస్వామి నాయుడు(స్వ), పళ్ళల అప్పలస్వామి నాయుడు (కా.పా.బ), ఏనిరెడ్డి సత్యం నాయుడు (స్వ.), కంచరాపు సూర్యశ్న (స్వ), తేగిడి మల్లయ్య (కా. కా. బ).

కన్నపుదొర వలస

పార్వతీపురం తాలూకా కన్నపుదొర వలస పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు:

శ్రీయుతులు బంటు తవిటి నాయుడు, మరజాన శిన్నాయుడు, పోలిరెడ్డి రామినాయుడు, పూడి లక్ష్మయ్య, జామి శివన్నాయుడు, కాశాడ జోగయ్య, జాగాన రామినాయుడు. నిరంతరూ కమ్యూనిస్టు పార్టీ పానభూతివరులు.

తంగెళ్ళమూడి

ఏలూరుతాలూకా తంగెళ్ళమూడి పంచాయతీకి ఈ దిగువ కమ్యూనిస్టు సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు కోలా యోసేబు, కందుల కొండయ్య, గుంటూ ఇసాయేలు, చిలక కోటయ్య, పెంట్రపాటి వెంకన్న, పేరపోను యోహాను.

ముక్తినూతలపాడు

గుంటూరుజిల్లా ముక్తినూతలపాడు పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ మూదవ గుంట వెంకయ్య, స్త్రీ సభ్యురాలుగా శ్రీమతి బోడపాటి వెంకటసుబ్బమ్మ గార్లు ఎన్నికైనారు. మాజీ అధ్యక్షుడు, మునూసా వెంకటప్పయ్యమాల పంచాయతీ ఆఫీసు శాఖం, మినిట్సు పుస్తకం లభ్యలేక ఎన్నికలు జరిపిందదానికి పట్టిన ఆఫీసరు పంచాయతీబోర్డు ఆఫీసుపంచుతో అన్నీ జరిపివెళ్ళారు.

పోతార్లంక

పిని కాలాలాకు వెంకిన పోతార్లంక (ఇటీవలనే కేవల్లి తాలూకాకు మార్చబడింది) పంచాయతీకి క్రింద వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కొల్లి వెంకటకృష్ణయ్య (కా. పా. బ.) దంతాల వెంకటేశ్వర్లు (క), సూర్యదేవర సుబ్బారావు (తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు), జాగోలు అర్జునరావు (క), కొల్లి లక్ష్మీనారాయణ (కాం), కాసుమిల్లి సుబ్బారావు (క), చేమల పల్లి వెంకట్రామయ్య (కా. పా. బ.), మజ్జి వేని వీరరాఘవులు (క).

చేవూరు

కైకలూరు తాలూకా చేవూరు పంచాయతీకి తూమిగువభాగ ఎన్నికలు జరిగినవి. శ్రీయుతులు పాతూరి నారాయణ, పోలరెడ్డి రామినాయుడు, పూడి లక్ష్మయ్య, జామి శివన్నాయుడు, కాశాడ జోగయ్య, జాగాన రామినాయుడు. నిరంతరూ కమ్యూనిస్టు పార్టీ పానభూతివరులు.

తంగెళ్ళమూడి

ఏలూరుతాలూకా తంగెళ్ళమూడి పంచాయతీకి ఈ దిగువ కమ్యూనిస్టు సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు ఛట్టా ఆదిశేషయ్య, చేము లూరు రామయ్య (తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు), కొమ్ము రాఘవులు నాయుడు, బుర్రా వెంకయ్య, పాదమాల పుల్లయ్య.

వెల్లటూరు

నెల్లటూరు పంచాయతీకి శ్రీయుతులు కె పాండురెడ్డి, టి. కాకమల్లారెడ్డి, పి. బసవపురెడ్డి, వి. పెద్దిమల్లారెడ్డి, వి కాలప్ప, వి. నాగయ్య, ఎ. పెంచన్న గార్లు ఎన్నికయ్యారు.

'పంచాయతీలకు తాఖీదులు ప్రాంతీయభాషలోనే పంపాలి'

బోధ్ తాలూకా గ్రామ పంచాయతీ అధ్యక్షుల సమావేశ తీర్మానం

బోధ్, అక్టోబరు 12

ప్రభుత్వం పంచాయతీలకు తాఖీదులు ఇంగ్లీషులో పంపడంవల్ల వారికి ఇబ్బందులకు గురికావలసి వస్తున్నదని అందువల్ల ప్రాంతీయ భాషలోనే తాఖీదులు పంపాలని బోధ్ తాలూకా ఆదిలాబాద్ జిల్లా బోధ్ తాలూకా గ్రామపంచాయతీ అధ్యక్షులు సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం మన్నూరు గ్రామంలో తూనెల 6, 7 తేదీలలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగింది. సమావేశంలో 25 గురు అధ్యక్షులు పాల్గొన్నారు. మన్నూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వెంకట్రావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా పశ్చిమ మండల సమితి కార్యదర్శి శ్రీ సుంకేరావు గారు నేటి రాజకీయ పరిస్థితులను, పంచాయతీల ప్రాముఖ్యతను, కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని గురించి విస్తరంగా మాట్లాడారు. తర్వాత జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. రాజారెడ్డి గారు జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రణాళికను వివరించారు. బోధన్ మునసిఫల్ అధ్యక్షులు శ్రీ చరణ దాసుగారు పంచాయతీల చట్టాన్ని వివరించారు.

తర్వాత పంచాయతీల అధ్యక్షులు రాసు ఇంతవరకు చేసిన కార్యక్రమాలను గురించి రిపోర్టు యిచ్చారు. పార్టీ పానభూతి వరులుగా ఉన్న అధ్యక్షులు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నామని ప్రకటించారు. గ్రామ పంచాయతీలను సమర్థవంతగా నడపడానికి, తగిన కలహాలిచ్చేందుకు క్రింది వారితో సబ్ కమిటీని యెన్నుకున్నారు.

శ్రీయుతులు ఏ. రాపురెడ్డి (కన్వీనర్), లక్ష్మణరావుగార్లు, చరణదాస్, కంగమల్లేశ్వర్, నారాయణ రావుగార్లు.

తర్వాత క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆదిలాబాదు జిల్లాలోని ప్రతి తాలూకాలో జాతీయ విస్తరణకేంద్రాలను ప్రభుత్వం ఏర్పరచింది. వాని బోధ్ పేరుగలిగిన ప్రాంత సైన్యజీకి యింతవరకు ఏర్పరచకపోవడానికి నిరసన తెలుపుచూ వెంటనే ఏర్పరచాలని కోరుతున్నాము.

పంచాయతీ కమిటీలు యేర్పడి దాదాపు 4 మాసాలైనప్పటికీ నేటివరకు గావుశాన్, చరాయి భూములు, ఫలవృక్షాల వివరాలు - పంచాయతీలకు యివ్వలేదు. తక్షణమే వాటి వివరాలు యివ్వాలి.

నూతనంగా ఏర్పడిన పంచాయతీలకు రిజిస్టర్లు, పాఠాలు తగినరావడం వక్తుపుల తెప్పించడానికై ప్రభుత్వం ప్రతి పంచాయతీకి రు 100 లు యిస్తామని నేటివరకు యివ్వకపోవడం వల్ల పంచాయతీల పనులు జరగడంలేదు కావున రు 100లు వెంటనే యివ్వాలి.

గ్రామ పంచాయతీల చట్టం 1956, సెక్షన్ 68 ప్రకారం ఒక సంవత్సరం కొరకు చేసిన అధికారం గ్రామ పంచాయతీలకు గలదు. కాని ప్రభుత్వం గావుశాన్ భూములు, ఫలవృక్షాల చేలుచేసే అధికారం తమనీల్దార్లకు ఇస్తూ సర్క్యులరు వచ్చింది. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి.

నూతనంగా స్థాపించబడిన పంచాయతీలకు ఆదాయంవచ్చే వనరులులేవు అందుకు ప్రభుత్వం రెవిన్యూ, ఫారెస్ట్ ఆక్కారీ ఆదాయాలనుండి నూటికి యాభైవంతులు, లోకల్ సెస్సు పూర్తిగా ఇవ్వాలి.

బోధ్ తాలూకాలో పీడప్రజలు పట్టాభార్లనుండి ఇళ్ళస్థలాలు ఖరీదు చేసికొని గృహాలు నిర్మించుకున్నారు అట్టి భూములకు గావుశాన్లుగా మార్చడానికి బదులు పెట్టాలు విధించడం విచారకరం. వెంటనే వాటిని గావుశాన్లుగా మార్చాలి.

మూడు సంవత్సరాలనుండి అధికవర్షాలవల్ల పంటలు చెడిపోతున్నాయి. ముఖ్యంగా ఈ సంవత్సరం మూడు జిల్లాల పంటలు పూర్తి నష్టం. దీనివల్ల రైతుల పరిస్థితి దివాలాకు తీసినట్లున్నది ఇట్టి క్లిష్ట పరిస్థితులలో రైతులకు కర్కాపీ ఋణాలు, విత్తనాలు, ఎరువుల సబ్సిడీ చేయడానికి ఐదు లక్షల నిర్బంధ విధానాల ద్వారా ప్రభుత్వం బకాయిలు వసూలుచేయ బూనుకోవడం కడ్డీ వ్యాపారుల దోపిడికి గురిచేయడం తప్ప ఆశ్చర్యగా గాదు. ఈ నిర్బంధవిధానాలను మార్చుకొని రబీ విత్తనాలు సబ్సిడీచేస్తూ ఈ సంవత్సరం వ్యాపార సంఘాలవన్ను మాఫీ చేసి శిస్తురెమిషన్ యివ్వాలి.

బోధ్ తాలూకాలో 10,15 సంవత్సరాలకుండి, పీకరైతులు గాయకవాడ్, పోరంబోకు తమకర ప్రభుత్వ భూములను పానుచేస్తున్నప్పటికీ నేటి వరకు పట్టాలు చేయకపోవటాన్ని నిరసించుకున్నాం. వెంటనే పట్టాలు చేయాలి.

చారపోలు స్థాపించాలనీ, పాత హైద్రాబాద్ ప్రభుత్వ భూపంపకరణల చట్టాన్ని యథాతథంగా పుంచాలనీ, పాత పంచాయతీలకు ఎన్నికలు జరిపించాలని, పంచాయతీ ఎన్నికలు డిపాజిట్లను త్వరగా వాపసుచేయాలని తీర్మానించారు.

అక్టోబరు 66 తేదీ రాత్రి శ్రీ వెంకట్రావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. అందులో శ్రీ యుతులు గుండేరావు, పి. రాజారెడ్డి, లక్ష్మణరావుగార్లు, కంగమల్లేశ్వర్ గారలు ప్రసంగించారు.

విద్యా పరిషత్తు దశరాసాహిత్యగోష్ఠి

విజయవాడ, అక్టోబరు 14

ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్తు ఆధ్వర్యాన విజయదశమి సందర్భంగా విద్యానిలయం సాహిత్యగోష్ఠిలో జరిగింది. శ్రీ చిదుకల మూర్కుండేయ శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ జటాశబ్దులు ప్రార్థనోత్తంగారు సభను ప్రారంభించారు.

విద్యా పరిషత్తధ్యక్షులు శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, పైడిపాటి సుబ్బరావుశాస్త్రి, మల్లాది సుబ్రహ్మణ్యశాస్త్రి, కంఠంపాటి రామగోపాలకృష్ణశాస్త్రి, యస్. వి. జోగారావు, నరసింహం, మంతి శ్రీహరిశాస్త్రి భూపాల్ శ్రీ రామమూర్తి గార్లు ప్రసంగించారు. స్వీయరచనలనుకూడా కొందరు చదివారు.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు పోటీలు

గుడివాడ, అక్టోబరు 15

ఆంధ్ర నాటక కళాపరిషత్ 21 వ వార్షిక మహోత్సవ (కడుపు - జనవరి) సందర్భంలో నాటిక, నాటక, ఏకపాత్రాభినయ ప్రదర్శనముల పోటీలకు దరఖాస్తులు స్వీకరించే తేదీ ఈ నెల 25 వరకు పొడిగించబడిందని కార్యదర్శి తెలియజేస్తున్నారు.

ఏక పాత్రాభినయ పోటీలకు, పురుషులకు శ్రీ ధర్మవరం వారి "చిత్రకళిక" నాటకం చతుర్థ పంచమాంకాలలోని "బాహుక" పాత్ర, స్త్రీలకు శ్రీ పానుగంటి వారి "రాధాకృష్ణ" నాటకం పంచమాంకంలోని "రాధ" పాత్ర నిర్ణయించబడ్డాయి.

అభ్యర్థులకు పాత్రభాగాలు ఉచితముగా పంపబడతాయి.

విప్పర్ల గ్రామ ప్రజలచే ఎన్నికల బహిష్కరణ

వార్డుల విభజనలో అక్రమాలకు నిరసనగా

విప్పర్ల, అక్టోబరు 15

వార్డుల విభజనలో అక్రమాలకు అవకాశమిచ్చి తగా పరిపాలనా పేట తాలూకా విప్పర్ల గ్రామ ప్రజలు రెండు వార్డులలో పంచాయతీ ఎన్నికలను బహిష్కరించారు.

అధికార మహాశాస్త్రి తమకు అనుకూలంగాలేని గ్రామాల్లో ఎన్నికలను ఆపుచేయించటం, ఎన్నికల జరగకుండా కలాటా లేకపోతే ఎన్నికలను ఆపుచేయించటం వగైరా కార్యక్రమాలు సాగిస్తున్నారు.

విప్పర్ల పంచాయతీ ప్రాంతంలో రెడ్డిపాలెం అనే గ్రామంతో పాటు (యీ గ్రామం అధికారగ్రంథపు అనుకూలం) ఇంకా ఐదుగ్రామాలున్నాయి ఇవివరలో ఈ అయిదు గ్రామాలకు అయిదుసీట్లు, రెడ్డిపాలెం గ్రామానికి మూడుసీట్లు వుండేవి. ఇప్పటి వార్డుల విభజనప్రకారం ఐదు గ్రామాలకు మూడుసీట్లు, ఒక్క రెడ్డిపాలెం గ్రామానికి ఐదు సీట్లు ఏర్పరచారు. ఒక్కొక్క సీటుకు పడుచున రెడ్డిపాలెంలో బలే 899 ఓట్లు, మిగిలిన గ్రామాల్లో సీటుకు 532 ఓట్లున్నవి విచ్చల విడిగా కొత్త ఓటర్లను చేర్చారు. ఈ పంచాయతీ ప్రాంత జనాభా 8654. అయితే ఓటర్లు 8688 అయినారు. 16-4-59 న తేదీన అప్పటి జిల్లా పంచాయతీ ఆఫీసరు రాంకారావుగారు పెట్టిన వార్డులను మార్చరాదని అర్థకపూజా పంపించారు. అయినా పైవిధంగా అక్రమ వార్డుల విభజన చేశారు. దీనివలన మొత్తగా యితరగ్రామాలకు సంబంధించిన 1, 2 వార్డులలోని ప్రజలు ఏకగ్రీవ నామినేషన్ చేసుకుంటూ ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు.

సంతగుడిపాడులో

సంతగుడిపాడులో అధికార మహాశాస్త్రి అనుకూలంగా వార్డులను పునర్విభజించటానికి గట్టి ప్రయత్నం చేశారు. అంజనా ఏరియాలో జరగకుండానే ఎన్నికల తేదీ ప్రకటించారు. ఎన్నికల ప్రచారం తీవ్రమైపోయింది. అయినా ఎన్నికల ఫలితం అధికార మహాశాస్త్రి అనుకూలంగా వుండదని తెలిసిపోయిన తర్వాత ఎన్నికలను ఆపుచేయించటానికి ప్రయత్నాలు చేశారు. ఎన్నికలు యీ నెల 17 వ తేదీన జరుగబోతున్న సందర్భంలో మంత్రి పంచిపయ్యగారి వద్ద వుండి ఆ గ్రామ ఎన్నికల నిలుపుదల చేస్తూ నే అర్థరు పత్రికలు తెలిసింది.

చల్లగుండ్లలో ఎలెక్షన్ ఆఫీసర్ నిర్బంధం

చల్లగుండ్లలో ఈ నెల 12 వ తేదీన ఎన్నికలు జరిగాయి. 2,3,4 వార్డులలో ఫలితాలు ప్రకటించారు కూడ వీటిలో అధికార మహాశాస్త్రి 2, ప్రతిపక్షానికి 8 సీట్లు వచ్చాయి ఫలితాలు ప్రకటించవలసిన 1వ వార్డులో 8 సీట్లువున్నాయి ఈ వార్డు ఫలితాన్ని బట్టి జయాపజయాలు వుంటాయని తేలిపోయింది ఈ మూడు సీట్లలోనూ అధికారగ్రూపు ఓడిపోవటం ఖాయమని తేలిపోయింది. అందువలన తమవార్డులో పోలింగు సైనం సాయంత్రం 3 గంటలు అయిపోయి, ఫలితాలు ప్రకటించబోయేదశికి అధికార మహాశాస్త్రి కలాటా లేవదీశారు. ఎన్నికల ఆఫీసరును నిర్బంధించి తమ వెంట తీసుకుపోయారు. తర్వాత చూడవచ్చిన పోలీసులు ఏమీతోచ్చం లేకుండా పోలీసు సైనా మ్యాజిస్ట్రేటు వచ్చిన వకాశల్లు సబ్ ఇన్‌స్పెక్టరు కూడా అధికార మహాశాస్త్రి నిర్బంధానికి గురికాబడినారు. ఎన్నికల ఆఫీసరు చేత తెల్లకాగితాలమీద తమకు అనుకూలంగా వ్రాయించుకున్నారని తెలుస్తుంది. ఇంతవరకు 1 వ వార్డు ఎన్నిక ఫలితాలు ప్రకటించలేదు. అధికార మహాశాస్త్రి ఎన్నికల ఆఫీసరుమీద ఒత్తిడి జరగుతున్నట్లు తెలుస్తుంది.

పాశర్లపూడి మునసబు దౌర్జన్యం

లంచమెందుకని అడిగినందుకు

కడలి, అక్టోబరు 12

అమలాపురం ఆర్. డి. వో. గారు రాజోలు తాలూకా పాశర్లపూడికి అక్టోబరు 4 వ తేదీన శ్రీ మూలె కృష్ణారావు (ఆంధ్ర ఆయుర్వేదబోర్డు సభ్యుడు) గారి అధ్యక్షతను జరిగింది.

ప్రభుత్వంవారు ప్రకటించిన రిజిస్ట్రేషన్‌లో గ్రామవైద్యులకు ప్రత్యేక స్థానం కల్పించనందుకు వివరిస్తూ, శిక్షణపొందిన వారిని "ఎ-1" అనే తరగతిగా విభజించు చేయాలనికోరుతూ ఒక తీర్మానం చేశారు. మరియు గ్రామ వైద్య శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి (యల్. ఐ. యం. పి.) అను పేరున వ్యవహరించాలని కోరారు.

శ్రీ ఆసుంది సుబ్బారావుగారు అధ్యక్షులుగా, శ్రీ వసుమాడ వెంకట రెడ్డిగారు ప్రధానకార్యదర్శిగా వివిధ జిల్లాలనుండి సభ్యులతో కూడిన సుమారు 26 గురుగల ఒక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (ఐ. ఐ.)

భూకంపం

నెల్లూరుజిల్లా, విక్రమసింహపురి, గుంటూరుజిల్లా కారంపూడిలలో అక్టోబరు 12 వ రాత్రి భూమి కంపించింది. ప్రజలు ఆందోళనపడ్డారు. నష్టం మాత్రం జరగలేదు.

గార్ల సమీపంలో కమ్యూనిస్టు కార్యకర్తలపై కాంగ్రెసు దాడి

ఒకరికి తీవ్రమైన గాయాలు

గార్ల, అక్టోబరు 18

నిన్న రాత్రి కమ్యూనిస్టుపార్టికి చెందిన శ్రీ బుడరగోని నారాయణ, శ్రీ గట్టు మల్లయ్య, శ్రీ పూడుగొండ అప్పయ్యలను వారలు డోర్నకల్లుకు గార్లకు మధ్యలోగా వారిపై కాంగ్రెస్ వారు మాటు కాచి దాడిచేశారు. బడుగరగోని నారాయణ తప్పించుకొని బయటపడ్డాడు. పూడుగొండ అప్పయ్య గారికి తీవ్రమైన గాయాలు తగిలాయి ఆయన గార్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

స్థానిక పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ, అది బలపరచిన అభ్యర్థులు గెలుపొందినందువల్ల, ఆ పక్ష మద్దతుదారులు వుండుకొని కాంగ్రెస్‌వారు పైవిధంగా దాడి చేశారు. అక్కారీ ముస్తాజర్లు అయిన కంగిశెట్టి రాఘవులు, గట్టు రాఘవులు, గట్టు మల్లయ్య, వారి చేతికింద పని చేసేవారు దాడిలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామ వైద్యుల సభ

ఏలూరు, అక్టోబరు 12

ఆంధ్రప్రదేశ్ గ్రామ వైద్యుల సభ యిక్కడ అక్టోబరు 4 వ తేదీన శ్రీ మూలె కృష్ణారావు (ఆంధ్ర ఆయుర్వేదబోర్డు సభ్యుడు) గారి అధ్యక్షతను జరిగింది.

ప్రభుత్వంవారు ప్రకటించిన రిజిస్ట్రేషన్‌లో గ్రామవైద్యులకు ప్రత్యేక స్థానం కల్పించనందుకు విచారిస్తూ, శిక్షణపొందిన వారిని "ఎ-1" అనే తరగతిగా విభజించు చేయాలనికోరుతూ ఒక తీర్మానం చేశారు. మరియు గ్రామ వైద్య శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి (యల్. ఐ. యం. పి.) అను పేరున వ్యవహరించాలని కోరారు.

శ్రీ ఆసుంది సుబ్బారావుగారు అధ్యక్షులుగా, శ్రీ వసుమాడ వెంకట రెడ్డిగారు ప్రధానకార్యదర్శిగా వివిధ జిల్లాలనుండి సభ్యులతో కూడిన సుమారు 26 గురుగల ఒక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (ఐ. ఐ.)

భూకంపం

నెల్లూరుజిల్లా, విక్రమసింహపురి, గుంటూరుజిల్లా కారంపూడిలలో అక్టోబరు 12 వ రాత్రి భూమి కంపించింది. ప్రజలు ఆందోళనపడ్డారు. నష్టం మాత్రం జరగలేదు.

దక్షిణ రైల్వే లేబర్ యూనియన్ వార్షిక సభ

గోల్డన్‌రాక్, అక్టోబరు 12

దక్షిణరైల్వే లేబర్ యూనియన్ 19 వ వార్షిక మహాసభ ఇటీవల గోల్డన్‌రాక్‌లో జరిగింది. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాజబహదూర్ గౌడ్ (ఎం. పి.) సభను ప్రారంభించారు.

శ్రీ కె. టి. కె తంగమణి (ఎం.పి) ఎర్రజెండాను ఎగురవేశారు. ఎ.ఐ.టి.యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ పి రామమూర్తి, తమిళనాడు కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మదురి కంద స్వామి, ట్రాన్స్ పోర్ట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. కృష్ణమూర్తి, తమిళనాడు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె యస్. సుందరంగార్లు సభలో పాల్గొన్నారు.

సభకు 400 మంది ప్రతినిధులు హాజరైనారు. ప్రధాన కార్యదర్శి తన నివేదిక చదువుతూ, రైల్వే కార్మికుల దైన్యతను గురించి నొక్కి వక్కాణించారు. దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్‌లో కలిసిపోవడానికి తమ యూనియన్ ఇంతవరకు చేసిన కృషిని వివరించారు. దైన్యతాపభరితం ఎంత త్యాగం చేయవలసివచ్చినా తమ యూనియన్ సిద్ధంగావుండన్నారు.

రైల్వే యూనియన్‌లకు బయటి జోక్యం కలగకుండా కొందరు నాయకులు అడ్డంకులు కల్పిస్తున్నందుకు మహాసభ విచారం వెల్లడించింది. రేనిమన్ రిపోర్టు వెలువడిన వెంటనే, అన్ని రాష్ట్రాలకు చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులలో ఒక సదస్సును ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్యను, ఎ ఐ. ఆర్. ఎఫ్. ను కోరింది. రైల్వే కార్మికుల సౌకర్యార్థం చౌడిపోలు ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రిత్వశాఖను కోరింది.

నూతన సంవత్సరానికి ఈ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

శ్రీ కె. పాపాక్ (అధ్యక్షులు), శ్రీ కె. పార్థసారథి, శ్రీ కె. ఆనంద నంబియార్ (ఉపాధ్యక్షులు), శ్రీ కె. అచ్యుతమీనన్ (ప్రధాన కార్యదర్శి), శ్రీ ఎస్. సుబ్రమణ్యపిళ్ళై (సహాయ కార్యదర్శి), శ్రీ డి. పొరైరాజ్ (కోశాధికారి).

INDUSTRY BOOK

Latest Cottage Industry Book consists of complete description of various profitable industries with sources of raw material and machineries. price Rs. 6 and postage Rs. 1. Cottage Industry (V W—29) Post Box No. 1262, Delhi. 6

డాక్టరుగా వుండండి!

ఇంటివద్దనున్నవారు పోస్టల్ కోర్సుద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE, (NAV) JULLUNDUR CITY.

యూనియన్ బైసికిల్ ఉపకరణములు

ఇండియాలోగల బైసికిల్స్‌లో ప్రతి నాలుగింటిలోను మూడింటికి సెన్-రాలెవారు తయారుచేసిన యూనియన్ ఉపకరణములే బిగించబడుతున్నవి ప్రతి యూనియన్ ఉపకరణమును విడివిడిగా పరీక్షచేసిన తర్వాతనే అమ్మకానికి పంపుతున్నాడు కనుకనే అవి ఇంతగా ప్రాదరణ పొందినవి

సెన్-రాలె

సెన్-రాలె ఇండస్ట్రీస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. కలకత్తా


బాలీ 5-50
6.50,7.75
లాంగ్‌లైఫ్
కాజువల్
13.95
లాంగ్‌లైఫ్ డర్బీ
15-95
ఎయిరీ 7-95,
8.95, 10-50
బి. యస్. సి. క్వాలిటీ
జోళ్లతో
మీ

భారత - పాకిస్తాన్‌ల సరిహద్దు సమస్యలు

ఢిల్లీలో ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య సంప్రతింపులు ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

భారత - పాకిస్తాన్‌లకు సరిహద్దు సమస్యలను గురించి నేడు ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల రాష్ట్రపతి భవనంలో సమావేశమై చర్చల ప్రారంభించారు.

రెండుగంటల పది హేను నిమిషాల పాటు జరిగిన నేటి సంప్రతింపులు "స్నేహపూర్వక" వాతావరణంలో జరిగాయని ప్రకటించబడింది.

ముఖ్యంగా తూర్పుసరిహద్దులగురించే ఈ సంప్రతింపులు సాగుతున్నాయి.

నేటి సమావేశంలో సరిహద్దు సమస్యలను గురించి పరిశీలించి నివేదికలను సమర్పించేందుకు రెండు ఉపసంఘాలను నియమించారు. ఈ రెండు ఉపసంఘాలూ రేపుదయం 10-30 గంటలకు సమావేశ మవుతాయి.

నేటి సంప్రతింపుల సమాప్తం తరువాత పాకిస్తాన్ ప్రతినిధివర్గనాయకుడు జనరల్ (రి. యం. షైర్, తమ తర ప్రతినిధివర్గ సభ్యులు ప్రధాని నెహ్రూకు కలుసుకొన్నారు.

సరిహద్దులో తూర్పుగణవలన తూర్పు పాకిస్తాన్ రక్షకు లెంగాల్‌ల మధ్య కాల్పులు జరిపేవారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనీ, అందువలన ఈ సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించుకోవలసిన అవసరం గలదని ప్రధాని నెహ్రూకు పాక్ ప్రతినిధివర్గ సభ్యులు కచ్చితంగా చెప్పినట్లు తెలుస్తోంది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గ సభ్యులు ప్రధాన మంత్రిని కలుసుకొన్నప్పుడు వారితోపాటు కామన్‌వెల్తు కార్యదర్శి శ్రీ యస్. డి. పేరాయి, రంగూన్‌లో భారత హైకమిషనర్ శ్రీ కాశీశ్వర దయాల్ వున్నారు. అతనికాక జనరల్ షైర్ ఒక్కరే ప్రధాన మంత్రితో ఒక గంటసేపు వేరుగా మాట్లాడారు.

సెప్టెంబరు ఒకటవ తేదీన నెహ్రూ అయూబ్ ఖాన్‌ల సమావేశమైన ఫలితంగా నేడిక్కడ భారత - పాకిస్తాన్‌ల సరిహద్దు సమస్యలపై తూర్పుప్రాంతంలో ఈ సంప్రతింపులు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ సమావేశానికి ప్రాతిపదికగా కొద్ది రోజులక్రిందటనే కలకత్తాలో ఒక సమావేశం జరిగింది.

నేటి సమావేశానికి ముందు జనరల్ షైర్ దేశక్షేమశాఖల మంత్రి పండిత పంత్‌ను కలుసుకొని 60 నిముషాల పాటు సంభాషించారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఒకే మున్సిపల్ చట్టం

హైదరాబాదు, అక్టోబరు 15

ఆంధ్ర తెలంగాణాలలోని మున్సిపాలిటీల చట్టాలను, పంచాయతీల చట్టాలను, సమస్తరాష్ట్రానికి ఉభయ ప్రాంతాలకు ఒకవిధమైన చట్టాలను తయారు చేయనున్నామనీ, ఈ విషయమై త్వరలో కానున్నదళంలో బిల్లులు ప్రవేశపెడతామనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి తెలియజేశారు.

పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

పెద్దాపురం, అక్టోబరు 15

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం మున్సిపల్ చైర్మన్‌గా శ్రీ మాడపత్తి కామారావుగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నంద్యాల

కర్నూలుజిల్లా నంద్యాల మున్సిపల్ చైర్మన్‌గా శ్రీ ఆళ్ళభూపాల నాగభూషణం చెట్టిగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

'హిందూస్తాన్ టైమ్స్' సంపాదక పదవినుండి శ్రీ దుర్గాదాస్ విరమణ

న్యూఢిల్లీ, అక్టోబరు 15

ఢిల్లీనుండి వెలువడేదిల్లీకారు 'హిందూస్తాన్ టైమ్స్' పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ దుర్గాదాస్ తన ఏడ్ల కర్యోను తూర్పుజర్మనీ పర్యటన అనంతరం విరమించుకొన్నారు. పేరాశ్రీ శ్రీ దుర్గాదాస్ నంతరంలో పత్రికల సంపాదక వ్యాసం ప్రకటించింది.

తాను తనదినుండి విరమించుకొంటున్నప్పటికీ, అఖిలభారత సంపాదకుల సంఘానికి అధ్యక్షుడుగా తన పదవిని శ్రీ దుర్గాదాసు కొల్లడించారు.

పురాతత్వశాస్త్ర విద్యాలయం

ఢిల్లీలో శ్రీ కబీర్‌చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

పురాతత్వ శాస్త్రానికి సంబంధించిన కేంద్ర విద్యాలయానికి నేడిక్కడ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ప్రారంభోత్సవం జరిపారు.

పురాతత్వశాస్త్రంలో అభిరుచుల భారతీయ విద్యార్థులకు తగిన శిక్షణ యివ్వడానికి ఇలాంటి విద్యాలయం అవసరమని కీర్తిశేషులైన మౌలానా ఆజాద్ సూచించారనీ, తత్ఫలితంగానే ఈ విద్యాలయం నేటికి ప్రారంభమైనదని శ్రీ కబీర్ చెప్పారు.

ప్రస్తుతానికి విద్యాలయం పదిమంది విద్యార్థులతో ప్రారంభమవుతోంది. ఇందులో కేంద్రప్రభుత్వ ఉద్యోగులు అందరుగురున్నారు. ఈ విద్యాలయం కేంద్ర ప్రభుత్వ పురాతత్వశాఖకు చెందిన ఒక సీనియర్ ఆఫీసర్ యాజమాన్యాన నిర్వహించబడుతుంది.

ప్రొద్దుటూరు పంచాయతీ

కమ్యూనిస్టు అభ్యర్థుల విజయం

ప్రొద్దుటూరు, అక్టోబరు 15

కృష్ణాజిల్లా విజయవాడ శాసనసభ ప్రొద్దుటూరు పంచాయతీకి జరిగిన సభ్యుల ఎన్నికయ్యారు:

శ్రీ యం. లు. యాదా సాంబమూర్తి (కా), భీమవరపు వెంకటరెడ్డి (కా), భీమవరపు శంకరరెడ్డి (కా), పులుబంటి రామయ్య (కా. పా. బ), కాకర్ల అంతోను (కాం), ఉండి రాధాకృష్ణయ్య (కాం), ప్రొద్దుటూరు బసయ్య (కాం).

బారువా

శ్రీకాకుళంజిల్లా బారువా మేజర్ పంచాయతీకోసం అభ్యర్థులు గా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కలిచెట్టి తల్లయ్య రాయుడుగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీహారులో మత కలహాలు

పాట్నా, అక్టోబరు 15

బీహారరాష్ట్రం మాంగీరు జిల్లాలోని ఒక గ్రామంలో తొలుత 12 మంది తరగతులు రేగి 12 మంది గాయపడ్డారు. 5 ఇళ్లకు నిప్పంటించారు. ఉత్సవాల సందర్భంలో ఈ కలహాలు జరిగాయి.

ఈ సందర్భంలో 25 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

మతకలహాలను రెచ్చగొట్టేవారిపై తీవ్రచర్య తీసుకొంటామని బీహారు ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీకృష్ణసిన్హా నేడు హెచ్చరించారు.

అమెరికా రష్యాలు భారత దేశానికిచేసే సహాయానికి షరతులులేవని శ్రీ మొరార్జీ

పారిస్, అక్టోబరు 15

"అమెరికా గాని, సోవియటు యూనియన్ గాని, మాకిస్తున్న ఆర్థిక సహాయానికి ఎలాంటి షరతులూ విధించడంలేదు" అని భారతదేశ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు పారిస్‌లో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

వాషింగ్‌టన్‌లో తాను అమెరికా ప్రభుత్వాధికారులతో సంభాషణల జరిపిన సందర్భంలో భారతదేశానికి ఫలితాలవిధమైన ఆర్థికసహాయం చేయాలని అడుగకేవలసి, అయితే కృతజ్ఞత సంచకర్ష ప్రదానాలు అనులై పాశ్చాత్యదేశాలు ఇలాంటి పనులు చేయడం అవసరమనీ శ్రీ దేశాయి అన్నారు.

శ్రీ దేశాయి యింకా యిలా అన్నారు:

"చైనాతో మేము ఇదివరకటిలాగే స్నేహంగానే వుంటాము. కాని చైనా స్నేహం కోసమని మాకు ప్రాణప్రదమయిన వన్నీ మాకు త్యజించలేము."

భారతదేశానికి కాకలసిందిగా శ్రీ నెహ్రూ, ఐసెన్‌హోవర్‌ను ఆహ్వానించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ ఆహ్వానాన్ని ఐసెన్‌హోవర్ అంగీకరించిన మాటవలేనే వాషింగ్‌టన్‌లో తనకు కనిపించలేదని శ్రీ దేశాయి అన్నారు.

కృశ్చేవ్ అమెరికా పర్యటన కాంతికి దోహదంచేసి చాలా సత్ఫలితాలకు కారణీభవించనీ, కిరు కాగ్రహ సమావేశం ఇందుకు "ఎంతో కరుణకారి" కాగలదని శ్రీ దేశాయి అన్నారు.

"దేశంయథాగం స్వేచ్ఛగానూ, మిగతా జగం దాస్యంలోనూ మనలేదు. అదే విధంగా ప్రపంచంలో సగభాగం దారిద్ర్యంలో పుంటే సగం విశ్వర్యంలో మనలేదు. ఆధునిక శాస్త్రీయ పాంకేతిక నైపుణ్యం, బడుగుదేశాల కందకపోతే, ఆ దేశాలలో స్థిరత పుండదు.

మీరుదేశంలో (అమెరికాలో) కలుపరి ఆదాయం 2 వేల డాలర్లయితే, భారతదేశంలో తలసరి జాతీయాదాయం 60 డాలర్లు మాత్రమే.

మా ఆర్థిక విధానాలను గూర్చి ఈ దేశంలో కొందరు అపోహపడుతున్నారని తెలుస్తున్నది. మా దేశంలో సోషలిస్టు తరహా సమాజం నెలకొల్పడమే మాధ్యేయమంటూ మేము చేసిన ప్రకటన మూలంగా ఇలాంటి అపోహలు పొడముతున్నాయి. కాని, భారతదేశంలో ప్రజాస్వామ్య రక్షణే నేడు. మేం తూర్పుదేశ సోషలిస్టు తరహా సమాజానికీ, ప్రభుత్వ పెట్టుబడిదారీ వ్యవస్థకూ తేడాలేదు.

ప్రభుత్వం దేశ ఆర్థిక జీవితంలో ఇనోధికంగా పాల్గొన వలసివున్నప్పటికీ దీర్ఘకాల రంగంలోనే క్షిప్రగతివలో మాత్రమే విస్తరించలేదనిగాని, శీఘ్రగమన అన్న పరిస్థితులను జాతీయం చేయదలచామనిగాని మీరర్థం చేసుకోలేదు. అని శ్రీ దేశాయి అన్నారు.

పాకిస్తాన్ రాజ్యాంగ చట్టం

రావల్‌పిండి, అక్టోబరు 15

పాకిస్తాన్‌కు తాము ఒక కొత్త రాజ్యాంగ చట్టాన్ని వచ్చే సంవత్సరం ఆఖరుకు తయారు చేస్తామని పాకిస్తాన్ నియంత అయూబ్‌ఖాన్ నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ సంవత్సరం డిసెంబరు నెలలో "ప్రాథమిక ప్రజాస్వామిక సంస్థలకు" ఎన్నికలు పూర్తి అయినతరువాత, రాజ్యాంగచట్టం తయారుచేయడానికి ఒక కమిషనును ఏర్పరుస్తామని అయూబ్‌ఖాన్ అన్నారు.

జంటనగరాల కార్పొరేషన్ల విలీనీకరణ

హైదరాబాదు, అక్టోబరు 15

హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్ల విలీనీకరణ బిల్లు తాము సిద్ధంగానే వుంచామనీ అయితే, సికింద్రాబాదు పౌరులలో ఒక వర్గం వారు ఈ విలీనీకరణకు విముఖంగా వున్నందువల్ల తాము ఈ విషయమై తొందరపడి కాసరం చేయడానికి ఇచ్ఛగించడం లేదనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో చెప్పారు.

జంటనగరాల ఎన్నికలు వచ్చే సంవత్సరం జూన్‌లో జరుగనున్నవి. కనుక కార్పొరేషన్ల విలీనీకరణకు సికింద్రాబాద్ పౌరులు అంగీకరిస్తారనే తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఆర్థిక మాంద్యం

(1 వ పేజీ తరువాయి)

ఎగుమతుల్లో ద్వితీయస్థానం వారదుండి. కాని వారి ఎగుమతుల్లో కొద్దిదల కన్పించింది అర్జెంటీనా కారణం అమెరికాలో ఆర్థికమాంద్య ధోరణి, ఆస్ట్రేలియాలో తక్కువ భాగం, అర్జెంటైనా, ఈజిప్టువంటి దేశాల్లో విదేశ మారక నిల్వలు, భారతదేశంలో పేరు పనివారల సమ్మె.

బట్టల ఎగుమతులకు దెబ్బ తగలడానికి కారణం, జపాన్, హాంకాంగ్ పాకిస్తాన్‌ల పోటీ, పాకిస్తాన్ దేశాల్లో అర్థికమాంద్య ఫలితాలు.

ఖనిజాల ఎగుమతుల్లో చాల పెద్ద నష్టాలు సంభవించాయి. ముడి మాంగనీసు ఎగుమతిలో నూటికి 52 శాతంలు తగ్గాయి. 1957 లో ముడి మాంగనీసు ఎగుమతులు 81 కోట్ల రూపాయలుంటే 58 సంవత్సరంలో 15 కోట్ల రూపాయలే ఉన్నాయి. మాడిలియనుమరు. 12 కోట్లనుండి రు 10 కోట్లకు తగ్గింది. తగ్గుదలకు కారణ మేమంటే ఉత్పత్తి పరిశ్రమలో మాంద్యం, సోవియట్ యూనియన్‌కే ఎక్కువ ఎగుమతులు, కొనుగోలుదారు ప్రాంతానికి దగ్గరలోవున్న ప్రాంతాలనుంచే పోటీ ఎక్కువ కావడం. చిన్న ఖనిజాలు, అభ్రకం ఎగుమతులు బాగానే ఉన్నాయి.

నివేదికలోని అంశాలు

భారతదేశ విదేశ వ్యాపార పరిస్థితి గురించి ఈ నివేదికలో ఈ విధంగా ఉంది:

58 వ సంవత్సరంలో భారతదేశం ఎగుమతుల్లో నూటికి 45 శాతంలు అమెరికా, ఇంగ్లాండు దేశాలకే జరిగింది. ఈ సంవత్సరంలో ఇంగ్లాండుకు భారతదేశపు ఎగుమతులు పెరిగాయి. 57 వ సంవత్సరంలో రు. 161 కోట్లు ఉంటే, 58 వ సంవత్సరం రు. 166 కోట్లున్నాయి.

కాని, అమెరికాకు భారతదేశపు ఎగుమతులు పడిపోయాయి. దీనికి ప్రధాన కారణం అమెరికాలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం. దీనివలన కారణ ఉత్పత్తి, ముడి మాంగనీసు ఎగుమతులు చాలా దెబ్బతిన్నాయి. బర్మా, జపాను, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెన్యా, సౌదీ అరేబియా, సూడాన్, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్విట్జర్లాండు దేశాలకు ఎగుమతులు తగ్గాయి. సీలోన్, కెనడా, సింగపూర్ దేశాలకు ఎగుమతులు ఒకమోతాదుగా పెరిగాయి. సోవియట్ యూనియన్‌కు 57 సంవత్సరంలో రు 18 కోట్ల ఎగుమతులుంటే, 58 సంవత్సరంలో రు 28 కోట్లుంది. ఆ విధంగా ఆ దేశానికి మన ఎగుమతులు పెరిగాయి రూపాయల రూపంలో చెల్లింపు ఒడంబడికే సోవియట్ యూనియన్‌కు మన ఎగుమతులు పెరుగుదలకు కారణం. రూపాయలలో చెల్లింపు ఒడంబడికలను భారతదేశం ఇతర తూర్పుయూరపు రాజ్యాలతో తూర్పుజర్మనీ, పోలాండు, చెకోస్లోవేకియా-దేశంతోకదంకుల ఆ దేశాలతో ఎగుమతులు పెరగడమే గాక, వాటితోపాటు సమాంతరంగా ఉండే దిగుమతుల వ్యాపారం అభివృద్ధి చెందింది.

సీలోన్, ఈజిప్టు, ఆస్ట్రేలియాలతో కొంచెం లాభకరమైన వ్యాపారమే సాగింది. 58 సంవత్సరంలో పాకిస్తాన్, సింగపూర్, బ్రహ్మదేశాలతో వ్యాపారం కొంచెం లాభంగానే సాగింది కాని, 57 సంవత్సరంలో దెబ్బతిన్నది. దిగుమతుల తగ్గుదల, ఎగుమతుల పెరుగుదల మూలంగా 58 సంవత్సరంలో పరిస్థితి అనుకూలమైనది.

ప్రపంచంలో పెద్దదేశాలన్నీ భారతదేశానికి కల వాణిజ్యం నష్టంగా కొనసాగుతున్నాయి.

స్థానిక స్వపరిపాలన సమితి సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 15

కేంద్ర స్థానిక స్వపరిపాలన సమితి పదవ వార్షిక సమావేశం తొలుత 22 నుండి 25 వరకు యిక్కడ జాతీయ హాలులో జరుగనున్నది.

ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పథమ ప్రారంభిస్తారు.

పంచాయతీలు, మునిసిపాలిటీలకు సంబంధించిన సమస్యలనుగూర్చి సమావేశంలో చర్చలు జరుగుతాయి. (పి. పి)

హిందూమహాసముద్రంలో సోవియట్ పరిశోధక నౌక

న్యూఢిల్లీ, అక్టోబరు 15

హిందూమహాసముద్ర ఉత్తర భాగంలో సోవియట్ అణు పర్యాంతర-పరిశోధనల 'జార్జా' విజయ తంతం గానే పరిశోధనలు సాగిస్తున్నట్లుగా టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

సాగుతున్నా, సోవియట్ యూనియన్‌తో మాత్రం జాతీయలాభపాటి గానేవుండి భారతదేశ ఎగుమతులు పెరగడం సంభవించి వి.

58 సంవత్సరంలో ఎగుమతుల వ్యాపారం సుమారు 285 కోట్లుకట్టం కొనసాగుతున్నది.

దాపోదర కార్పొరేషన్ వ్యవహారాలపై దర్యాప్తు

ఉన్నతాధికారులగల కమిషన్‌ను నియమించాలని శ్రీ జ్యోతిబాసు విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 15

దామోదరలోయ ప్రాజెక్టుకు, మయూరాక్షి ప్రాజెక్టుకు సంబంధించిన వ్యవహారాలను గురించి దర్యాప్తు జరిపేందుకు ఉన్నతాధికారులగల ఒక కమిషనును నియమించాలని పశ్చిమబెంగాల్ శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు నేడొక సూచన చేశారు.

తరచుకు గురైన మూడు దామోదర్, బిద్దాక్ జిల్లాలలో శ్రీ జ్యోతిబాసు పర్యటించి తన్నాడు. అక్కడ తన అనుభవాలనుగురించి పత్రికా విలేకరులకు నేడు వివరించారు.

ఈ కమిషనుకు సహాయపడేందుకు విశేష నిపుణులను కూడా ఆహ్వానించవచ్చునని ఆయనన్నారు.

దామోదరలోయ ప్రాజెక్టు, మయూరాక్షి ప్రాజెక్టు ఇటీవల తన్నిన తరచుకు కారణమని గ్రామీణప్రజలు చెప్పుకోవడం విని తాను ఆశ్చర్యపడ్డానని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

1956 లో వచ్చిన తరచుల తరువాత తిరిగి తరచుకు తరచుల శాసనసభలవలన ప్రజలు అలా గట్టిగా అభిప్రాయపడుతున్నారని ఆయన తెలిపారు.

1956 లో తరచుల విచారణ కమిషనివేదికను ప్రభుత్వం పట్టించుకోలేదు. అందువలన యిప్పుడు కమిషన్ నియమించడం అవసరం. దానితోపాటు మూడు జాతీయ జిల్లాలో గంగానదిపై బరాజ్‌కాలేజీ స్కీములను వెంటనే పనులు జరపాలి అప్పుడే బెంగాల్ తరచులనుండి రాష్ట్రాలకు రక్షణకు అవకాశం ఏర్పడుతుందని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

తుఫానులకు, తరచులకు నేడు పశ్చిమబెంగాల్‌కు తీవ్రమైన విపత్తు యేర్పడింది. అయినప్పటికీ ప్రభుత్వం పక్షపాత దృష్టితోనే వ్యవహరించడానికి సిద్ధపడుతున్నది. నేడుఏర్పడిన విపత్తులుండి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల, సంస్థల సహకారాన్ని తీసుకోవలసి వుంది. సహకార సంస్థలతోకూడా ప్రతిపక్షాల ప్రతినిధులను తీసుకోవడానికి నిరాకరించి డాక్టర్ బి. సి. రాయ్ సహాయ కార్యక్రమాల్లోకూడా పాక్షిక కార్యక్రమాలను ప్రకటిస్తున్నారు. ఇది చాల శ్రమాదకరమైన ధోరణి. అన్ని కమిటీల్లోనూ వుండి మాకు క్షిణించేసి తరచ బాధితులకు సహాయపడేందుకు నేడు సంసిద్ధంగా వున్నామని మరొకసారి ముఖ్యమంత్రికి తెలుపుతున్నాను అని జ్యోతిబాసు అన్నారు.

భారతదేశంలోని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్‌లాంటి అయిదు సంస్థలకు అమెరికా రు. 10 కోట్ల సహాయం యివ్వనట్లు వార్త.

వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టోబరు 15

ప్రొఫెసర్ సెవెరో ఓచా, ప్రొఫెసర్ ఆర్థర్ కొర్నబర్గ్‌లు 1959 లో వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతిని పొందారు. వారిద్దరూ అమెరికా చెందినవారే.

చెన్-యాకి ఆహ్వానం

ఇండొనేషియా సందర్శించవలసిందిగా

పెకింగ్, అక్టోబరు 15

ఇండొనేషియా సందర్శించవలసిందిగా విదేశాంక మంత్రి సుబాంద్రియోఆహ్వానించినఆహ్వానాన్ని సహనైనా ఉపప్రధాని, విదేశాంక మంత్రి చెన్-యాకి అంగీకరించారు.

కోయంబత్తూరు జౌళి మిల్లు కార్మికులకు బోనస్

పారిశ్రామిక న్యాయస్థానం ఉత్తర్వు

కోయంబత్తూరు, అక్టోబరు 15

కోయంబత్తూరు జిల్లాలోని 25 జవుళి మిల్లుల్లో పనిచేసే 22 వేల కార్మికులకు 1957, 58 సంవత్సరాలకు ఒక్కొక్క నెలజీతం నుండి ఏడు నెలల జీతం తరగతి కార్మికులకు బోనస్‌గా చెల్లించాలని మద్రాసు పారిశ్రామిక న్యాయస్థానం ఉత్తర్వు చేసింది.

ఈ బోనస్ సమస్యపై కార్మికులకు, యజమానులకు మధ్య వచ్చిన వివాదం కారణంగా యజమానులు కార్మికులకు 32 లక్షల రూపాయలు చెల్లించవలసి వస్తుంది.

బోనస్ కాక, దీపావళి సందర్భంగా కార్మికులకు తలా ఒక నెలజీతం అన్నగా చెల్లించాలని కూడా న్యాయస్థానం ఉత్తర్వు చేసింది.

నీటి మునిగిన పొలంలో గోధుమపంట

వ్యవసాయ పరిశోధనసంస్థ ప్రయోగం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

పూర్తిగా నీటిలో మునిగిపోయిన భూమిలో కొన్నిరకాల గోధుమను కాటి పంటపండించవచ్చునని భారత వ్యవసాయ పరిశోధక సంస్థ జరిపిన ప్రయోగాలు రుజువుచేశాయి. ఇందువల్ల ఇటీవల వరదలవల్ల మునిగిన భూమిలో గోధుమ పండించే అవకాశమున్నదని తమసంస్థ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

వారు చేసిన ప్రయోగమిది:

అక్టోబరు - డిసెంబరు నెలల మధ్య కాలంలో 15, 30, 45 రోజులు మొగిన వాడుకమడినుండి మొక్కలు తెచ్చి పొలంలో నాటారు. అనంతరం ఈ భూమికి పలుసార్లు నీరు పారించారు. ఎరువుగా అమ్మోనియా సల్ఫేట్ వాడారు. పరంబరు 24 తేదీ నాడుపోసి దిసెంబరు 18 న కాట్లుకోసినభూమిలో మంచిపంట తేలింది. రకిక్కడ తేదీల్లో వేసిన పంటలో మంచిపంట తేలలేదు. మొత్తం ఎకరానికి సరాసరి 80 మణుగుల గోధుమ పంట పండింది.

ఆంధ్ర తబాడీ పోటీలు

విజయవాడ, అక్టోబరు 18

కటకటంలోగల జరిగిన 7 వ ఆంధ్ర కబాడీపోటీల్లో వెంకటేశ్వర మెమోరియల్ టీం (బాపట్ల) పైనల్సులో గెలుపొందింది. పరుగులంక జట్టు ఓడిపోయింది. ఈ పోటీల్లో మరి జట్టులు పాల్గొన్నాయి.

ఇదే సందర్భంగా ప్రథమ ఆంధ్ర రాష్ట్ర కోకో పోటీలు జరిగాయి. పైనల్సులో కె. వి. ఆర్. యమ్. క్లబ్ (ఇందుపల్లి) వారు ఫ్రెండ్సుటీం (గుంటూరు) వారిని ఓడించారు. ఈ పోటీల్లో ఆరు జట్లు పాల్గొన్నాయి.

ఫుట్ బాల్

బొంబాయి జట్టు విజయం

నాగాంగ్, అక్టోబరు 15

నేడు నాగాంగ్‌లో ప్రారంభమైన భారత జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్పు పోటీల్లో, బొంబాయి జట్టు అస్సాం జట్టును ఒక గోలుతో ఓడించింది. అస్సాం ముఖ్యమంత్రి ఈ పోటీలకు ప్రారంభోత్సవంచేశారు.

బెంగాలుజట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయిదుగురు ఆటగాండ్రు ఆడుతున్నారు. వారి పేర్లిది: శ్రీ కృష్ణన్, బలరాం, రహీంతుల్లా, అహమ్మద్ హుసేన్, నారాయణ.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య కాంగ్రెసు సూత్రప్రణాళిక నాశకాన్ని తయారుచేస్తున్నట్లు వార్త.

దశలవారీగా నిరాయుధీకరణ

సోవియట్ ప్రతిపాదనకు అమెరికా హర్షం

వాషింగ్టన్, అక్టోబరు 14

దశలవారీగా నిరాయుధీకరణపై సోవియటు యూనియన్ చేసిన ప్రతిపాదనకు వాషింగ్టన్‌లోని అమెరికా ప్రతినిధి కాబట్ లాడ్జి నేడు హర్షం తెలిపుచున్నారు.

సోవియటు ప్రతిపాదనలను మొత్తం ఒప్పుకోవడంగాని లేదా అవి ఒప్పుకోక పోవడంగాని మంచిది కాదని కూడా ఆయన అన్నారు.

అమెరికన్ సమాధానాన్ని వివరిస్తూ లాడ్జి యింకా యిలా అన్నారు:

నిజమైన చర్చలేవైనా జరిగేటట్లయితే ముందే అనివమై పెద్ద చర్చలైనాసరే చిన్న చర్చలైనాసరే జరగడానికి అమెరికా సిద్ధంగావుంది.

"అన్ని దేశాలు గనుక ఆయుధాలను విసర్జించిట్టయితే, అంతర్జాతీయ శాంతిభద్రతలను, న్యాయసూత్రాలను సంరక్షించే సంస్థల ఏర్పడ్డం అవసరం. మూడు ప్రధాన ప్రశ్నలకు సమాధానాలు అవసరం. ఆ ప్రశ్నలు అంటే:

1. అంతర్జాతీయ శాంతి భద్రతలను రక్షించడానికి ఏరకమైన అంతర్జాతీయ పోలీసుదళం వుండాలి?

2. అటువంటి దళాన్ని నియోగించాలంటే ఎటువంటి అంతర్జాతీయ న్యాయసూత్రాలను పాటించాలి?

3. ప్రస్తుతమున్న ఆయుధాలను విసర్జించిన దేశాలకు ఏ రకమైన అంతరంగిక భద్రతా దళాలు అవసరమవుతాయి?

"మా ఉద్దేశంలో ఈ విషయాలన్నింటినిగురించి చర్చించడానికి నిరాయుధీకరణ సంఘమే తగిన సంస్థ. అయితే ఈ సమస్యలను ఏవిధంగా అధ్యయనం చేయాలన్నే వుంటుందన్న విషయమై ఈ సంఘం వెలిబుచ్చే అభిప్రాయాలను అమెరికా ఆహ్వానిస్తుంది.

"సంపూర్ణ నిరాయుధీకరణ సాధించాలంటే యింకా చాలాదూరం పోవాలి. ఈ మార్గంలో చిత్తశుద్ధిగా పయనించడానికి అమెరికా సిద్ధమే. ఈ విధంగా నిరాయుధీకరణద్వారా పొదుపయ్యే ధనాన్ని ప్రపంచంలో దారిద్ర్య నిర్మూలనకు వినియోగించడానికికూడా మా అభ్యంతరంలేదు.

చైనా సమర్థన

హాంకాంగ్, అక్టోబరు 14

గడచిన నెలలో సోవియట్ ప్రధాన మంత్రి కృశ్చేవ్ నిరాయుధీకరణ విషయమై చేసిన ప్రతిపాదనలను తాము సమర్థిస్తామని చైనా జాతీయ ప్రజా సమితి స్థాయి సంఘం నేడొక తీర్మానం చేసింది.

క్రీడారంగం

నూజివీడు చెడుగుడు పోటీలు

పునుకొల్లు జట్టు విజయం

నూజివీడు, అక్టోబరు 15

8 వ అఖిలభారత చెడుగుడు పోటీలు నూజివీడు 'రంగయ్యప్పారావు నగర్'లో తేదీలు 4 వ తారీఖు నుండి 10 వ తారీఖు వరకూ అతి వైభవంగా జరిగాయి. ఈ పోటీల్లో పైనల్సులో, ఆంధ్రకేసరి మెమోరియల్ (పునుకొల్లు) జట్టు, సుందరయ్య టీం (విజయవాడ)ను ఓడించి, విజేతలుగా వచ్చారు.

ఈ పోటీల్లో ఆంధ్రదేశంలో ప్రముఖ చెడుగుడు ఆటగాండ్రు పాల్గొన్నారు. 40 జట్టులు పాల్గొన్నాయి.

ఆంధ్ర కబాడీ పోటీలు

విజయవాడ, అక్టోబరు 18

కటకటంలోగల జరిగిన 7 వ ఆంధ్ర కబాడీపోటీల్లో వెంకటేశ్వర మెమోరియల్ టీం (బాపట్ల) పైనల్సులో గెలుపొందింది. పరుగులంక జట్టు ఓడిపోయింది. ఈ పోటీల్లో మరి జట్టులు పాల్గొన్నాయి.

ఇదే సందర్భంగా ప్రథమ ఆంధ్ర రాష్ట్ర కోకో పోటీలు జరిగాయి. పైనల్సులో కె. వి. ఆర్. యమ్. క్లబ్ (ఇందుపల్లి) వారు ఫ్రెండ్సుటీం (గుంటూరు) వారిని ఓడించారు. ఈ పోటీల్లో ఆరు జట్లు పాల్గొన్నాయి.

ఫుట్ బాల్

బొంబాయి జట్టు విజయం

నాగాంగ్, అక్టోబరు 15

నేడు నాగాంగ్‌లో ప్రారంభమైన భారత జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్పు పోటీల్లో, బొంబాయి జట్టు అస్సాం జట్టును ఒక గోలుతో ఓడించింది. అస్సాం ముఖ్యమంత్రి ఈ పోటీలకు ప్రారంభోత్సవంచేశారు.

బెంగాలుజట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయిదుగురు ఆటగాండ్రు ఆడుతున్నారు. వారి పేర్లిది: శ్రీ కృష్ణన్, బలరాం, రహీంతుల్లా, అహమ్మద్ హుసేన్, నారాయణ.

మీరుకొనేనార్టన్ సైకిల్
ఉత్తమమైన దనుటకు
4 విశేష కారణములు కలవు

నార్టన్ సైకిల్ చట్రం విలువకు మించిన దృఢత్వము కలది. 80% పైగా మన దేశంలో రిక్షాలకు వాడుతున్నారు

హేండిల్‌బార్—క్రోమ్‌పూత పూయబడినది. తుప్పు పట్టదు—అధికసౌకర్యానికి ప్రత్యేకముగా వంచబడినది.

నార్టన్‌లో వుండే పోర్కు ఎత్తుపల్లాల కుదుపులు లేకుండా వుండుటకు ప్రత్యేకమైన స్ప్రింగుతో అమర్చబడినది.

నార్టన్ కుషెంబర్-పుల్ (మధ్యపట్టు) బ్రేకులు. శీఘ్రముగా, మరక్షితముగా పడుటకు గలవు.

నార్టన్ సైకిల్‌నే కొనండి - తేలికగా
సాఫీగా పరుగెడుతుంది

HIND CYCLES LTD. 250 WORLI BOMBAY 18

ASP.HC 158

సంపాదకవర్గం: పొలూరి హనుమంతరావు (అధ్యక్షులు), కాళ్లకూరి నార